# సంఘ చరిత్ర

మత్తయి 16:18

రచయిత :

టి.పి. వరప్రసాద రెడ్డి, బి.ఇ.

అనంతపురము

"నా సంఘమును కట్టుదును" అని సెలవిచ్చిన
ప్రభువైన యేసు క్రీస్తు చేత కట్టబడుచున్న
సంఘము యొక్క క్లుప్త చరిత్ర.

# సంఘ చరిత్ర

మత్తయి 16:8

రచయిత :

**టి.పి. వరప్రసాద రెడ్డి,** బి.ఇ.

ప్రచురణ కర్త :

**పి. అబ్రహాం**

13/285, రెవిన్యూ కాలనీ

అనంతపురం - 515 001

ప్రథమ ముద్రణ - ఆగస్టు, 1999

**వెల : రూ. ౪0-00**

No part of our publication may be reprinted without our permission

**Printed at :**

Don Bosco Tech. School Press, Ring Road, Guntur-7, Ph : 350832

## సైలాస్ ఫాక్స్, ఎమ్మా మెమోరియల్ చర్చి

**7/271 కోర్టు రోడ్డు, అనంతపురం - 515001**

# పరిచయము

ఈ చిన్న పుస్తకము యొక్క రచయిత సహోదరులు వరప్రసాదరెడ్డి గారును, వీరి సతీమణి కెజియమ్మగారు సహా నా చిరకాలపరిచితులు. వరప్రసాద్‌గారు గిద్దలూరు వాస్తవ్యులైనను, అనంతపురం ఇంజనీరింగ్ కాలేజికి విద్యకై వచ్చినప్పటి నుండి తన జీవిత కాలములో ఎక్కువ భాగము విద్యార్థిగా నేమి, ఉద్యోగ మందుండగా నేమి ఈ గాస్పల్ సంఘ సభ్యునిగా సంఘమునకు మిక్కిలి సహాయకరముగా ఉండిరి. మరి వీరి సతీమణి విషయమైతేనో, చంటి బిడ్డగా ఉండగా, ప్రభువు సన్నిధిని సంఘములో నేనే ప్రార్థించి పేరు పెట్టితినట, యౌవ్వన రాలుగా ప్రభువును తన రక్షకునిగా అంగీకరించినంతట, వాక్యాను సారముగా సంఘ మెదుట బాప్తిస్మమిచ్చి తినట. తదనంతరము వీరిరువురిని ప్రభువునందు భార్య భర్తలనుగా పరిశుద్ధ వివాహమందు జతపరచితిని. గత సెప్టెంబరు నెల 1వ తేదీన వీరిరువురిని, వీరితో సహా కెజియమ్మ సోదరుడు జోబ్‌దాస్ డేవిడ్ దంపతులను, మరిద్దరు యౌవ్వన సహోదరులను ప్రభువు సేవకై సమర్పించుటకు గాను; ముఖ్యులైన ఆయా సంఘముల సేవకులను అనంత పురములో సమావేశపరచి కార్యము నిర్వహించు అధిక్యత, బాధ్యత ప్రభువునాకిచ్చెను.

రాజకీయ ఉద్యోగమందు ఏ మాట రాకుండా మంచి పేరు ప్రతిష్ఠలు సంపాదించు కొంటూనే పరిశుద్ధ గ్రంథమును పుష్కలముగా

పలించుట మాత్రమే గాక నేటి వరకు కూడా క్రమ బద్ధముగా నూర్ల కొలది గ్రామములలో సువార్తను ప్రకటించుటలోను, పట్టణ వీధి ప్రసంగముల యందును తీవ్రముగా పాలుపొందుచూ, వివాహమైన తదనంతరం వీరును, కెజి యమ్మయు, సరియైన జోడు కాడియెద్దులవలె ఉండి, ఉద్యోగము నిమిత్తము ఏ ఊరిలో ఉండిరో అక్కడెల్లను నాలుగైదు పట్టణములలో సంఘములను నాటి, కర్నూలు పట్టణములో నుండగా బైబిలు స్కూలు నడిపి కొందరు యువకులను ప్రభు సేవకు తర్ఫీదిచ్చిరి. కొందరు విద్యార్థులిప్పడు సేవలో ఉన్నారు.

గత ఆగష్టు మాసములో పెన్‌షన్‌కు (super-annuation) హక్కు కలుగుటతో ఇంకను ఐదేండ్లు సర్వీసు ఉండి తప్పక చీఫ్ ఇంజనీరుగా రిటైర్ అయ్యే అవకాశముండగా వాలంటరీ రిటైర్ మెంటు తీసికొని, మరుసటి దినమే ప్రభువు సేవకు పూర్తిగా గాస్పల్ సంఘము వలన ఈ దంపతులు క్రీస్తు కృపకు అప్పగింపబడిరి. వీరి డిపార్టుమెంటు వారి వలన వీరికియ్యబడిన వీడ్కోలుపుకై వీరి చీఫ్ ఇంజనీరు గారు హాజరగుట మాత్రమే గాక మన సంఘంలో వీరిని ప్రభు సేవకు ప్రతిష్ఠించిన కూటముకు కూడా చీఫ్ ఇంజనీరు గారు తదితర సహ ఉద్యోగులు పనివారు వచ్చి అక్కడ కూడా కొందరు వీరిని సన్మానించి కూటా నంతరం చీఫ్ ఇంజనీరు గారు ప్రభువుకు మహిమ కరముగా వీరిని ప్రశంసించిన తరువాత విందులో కూడా పాలు పొందిరి.

గతములో వీరొక చిన్న పొత్తమును ప్రచురించిరి. మన దేశములో బ్రదరన్ మూవ్‌మెంటు చరిత్ర. ఆ పుస్తకములో వీరు పరిచయము చేయబడలేదు. ముమ్ముందుకు వీరు ప్రభువు చిత్తమైతే వ్రాయబోయే

వాటికి సరిపోలాగునను ఈ సందర్భములో తాజాగా జరిగిన వన్నింటిని ప్రభువుకు మహిమ కలుగు లాగునను, చదువరులకు హెచ్చరికగా ఉండులాగునను, సవిస్తరముగా దీని వ్రాయవలెనన్న ప్రేరణ నాకు కలిగి వ్రాయుచున్నాను.

తెనుగులో సంఘ చరిత్రలు అంతగా లేవు. ఉండిన కొద్దిపాటివి కూడా అంతగా అందు బాటులో లేవు. గనుక ఈ పుస్తకము ఇంగ్లీషురాని వారికందరికి ఒక లోటును తీర్చగలదు. అంతరిక్షమందలి పక్షిరాజు క్రిందనున్న భూ భాగ వైశాల్యమంతటిని ఒక్క చూపుతో చూచునట్లు ఈ పుస్తకము పెంతెకోస్తు దినమందు స్థాపింపబడినప్పటి నుండి నేటి వరకు ఈ 2000 సంవత్సరములలో ఉండిన సంఘము యొక్క చరిత్రను క్రోడీకరించి, 2,000 సంవత్సరములో మనము ప్రవేశమౌతుండగా దీనిని ప్రచురింపనై యున్నారు. క్రీస్తు సంఘము మధ్యాకాశమునకు ఎత్తబడక ముందుగా ఇది ప్రచురితమౌనని క్రీస్తునందు నిరీక్షించుచున్నాను. అయిన ఆలస్యము నావలననే కొంత అయినది. ఈ పుస్తకము యొక్క వ్రాత ప్రతిని సవిస్తరముగా చదివి ఈ "పరిచయము"ను వ్రాయుటలోనే ఈ కొంత ఆలస్యము.

ఈ పుస్తకములో సంఘ చరిత్ర మాత్రమే కాక, దానితో పాటు ఆయా సంఘ కాలములలో ఉండిన లోక చరిత్రయు, క్రీస్తు యొక్క ఆది అపోస్తలులను గూర్చిన పారంపర్య గాథలను (traditions) పరిశుద్ధ గ్రంథమందలి ప్రకటనలో వ్రాయబడిన ఏడు సంఘముల యొక్క ప్రభువు వర్ణనయు, సంఘ చరిత్రలోని ఏడు కాలముల, ఏడు విధములైన సంఘముల తత్వములకుగల సంబంధము పొందు పరచి క్లుప్తముగా రచించిరి. బైబిలు నందలి ప్రవచనములు అక్షరాలా ఎంత క్రమముగా

నెరవేరినవో మనము గ్రహించుట ద్వారా జీవము గలవాడును సత్యవంతుడైన దేవుని యొక్క నిజాయితీ తేటమగుచున్నది (యెషయా 44:6-8; 45:21-22).

చదువరీ, ఈ అంత్య సంఘాల కాలములలో నీవు వ్యక్తి గతముగను, కుటుంబ రీత్యా లవొదికయ సంఘమునా లేక ఫిలదెల్ఫియా సంఘమునా పోలియున్నావు? యోచించుకో ఇది కడవరి ఘడియ (1 యోహాను 2:18). సిద్ధపడు.

21-10-1999 **జి. ఎస్. జోసెఫ్.**

# సంఘ చరిత్ర

సంఘ చరిత్రను మూడు యుగాలుగా విభజింపవచ్చు.

1. ప్రాచీన యుగం - రోమా సామ్రాజ్య కాలం : క్రీ.శ. 5వ శతాబ్దం వరకు
2. మధ్య యుగం - పోపుల సామ్రాజ్య కాలం : క్రీ. శ. 6వ శతాబ్దం నుండి 15వ శతాబ్దం వరకు
3. నవీన యుగం - క్రీ.శ. 1520 నుండి నేటి వరకు.

రోమా సామ్రాజ్య కాలంలో సంఘం స్థాపింపబడినందువల్ల ఆ సామ్రాజ్యాన్ని గురించి ముందుగా తెలుసుకోవాలి. ప్రపంచ మంతటినీ పరిపాలించిన ఏడు రాజ్యాలలో రోమా రాజ్యం ఒకటి.

ఆ ఏడు రాజ్యాలు - 1. ఐగుప్తు క్రీ. పూ. 2500 - 1200
2. అష్షూరు క్రీ.పూ. 900 - 606
3. బబులోను క్రీ.పూ. 606 - 536
4. మాదీయ పారశీక క్రీ.పూ. 536 - 330
5. గ్రీకులు క్రీ.పూ. 330 - 46
6. రోమా క్రీ.పూ. 31 నుండి క్రీ.శ. 395-476-606
7. పోపుల రోమా క్రీ.శ. 395 - 606 నుండి 1900

రోమా క్రీ.పూ. 753లో పుట్టింది. క్రీ.పూ. 340లో ఇటలీని గెలిచి బలోపేతమైనది. రోమనులు క్రీ.పూ. 215 - 146 మధ్య కాలంలో గ్రీకులను జయించారు. క్రీ.పూ. 133-31 మధ్య కాలంలో స్పెయిన్ గాలును, బ్రిటన్

మొదలైన వాటిని వశం చేసుకొని గొప్ప సామ్రాజ్యంగా విస్తరించారు. అట్లాంటిక్ సముద్రం నుండి యూఫ్రటీస్ దాకా విశాల సామ్రాజ్యాన్ని స్థాపించారు.

జూలియస్ సీజర్ 46 నుండి రోమా ప్రపంచ ప్రభువుగా పిలవబడ్డాడు. రోమా సామ్రాజ్యం క్రీ.శ. 180 దాకా అభివృద్ధి చెందింది. ఆ తర్వాత రాజ్య కాంక్ష వల్ల అంతర్యుద్ధాలలో మునిగి బలహీన పడటం ప్రారంభమైంది. క్రీ.శ. 312 లో కాన్స్టంటైన్ చక్రవర్తి క్రైస్తవుడై అందరూ విగ్రహారాధన విడిచి పెట్టాలని శాసించాడు. రోమాలో దీనికి వ్యతిరేకత వ్యక్తమైంది. దాని వల్ల కాన్స్టంటైన్ రాజధానిని కాన్స్టంటి నోపిల్‌కు మార్చాడు. తర్వాత పాలించిన రాజులలో జూలియస్ (361-363) విగ్రహారాధన కొనసాగించాడు. తర్వాతి రాజులైన క్లేవియస్, థియోడేసియస్‌లు క్రైస్తవాన్ని పునరుద్ధరించారు. థియోడేసియస్ రాజు (378-395) క్రైస్తవాన్ని దేశమంతటా చేసి సంఘ సభ్యత్వం అందరికీ తప్పని సరి అని శాసించాడు. థియోడేసియన్ మరణానంతరము అతని ఇద్దరు కొడుకులు క్రీ.శ. 395 సం॥లో తూర్పు పడమరలుగా విభజించుకొని పాలించారు. పడమటి రోమా సామ్రాజ్యం క్రీ.శ. 476 సం॥లో బార్బేరియన్ల చేతుల్లో నాశనమైంది. ఈ శిధిలమైన రాజ్యం నుండి పోపుల రాజ్యం పుట్టి సుమారు 1300 యేండ్లు రోములో పరిపాలన సాగించి 1869 దాకా పరిశుద్ధ రోమా రాజ్యంగా కొనసాగింది. ఈ కాలాన్ని చీకటి కాలమన్నారు. తూర్పు సామ్రాజ్యం క్రీ.శ. 1453 దాకా సాగింది. తర్వాత టర్కుల చేతిలో పతనమైంది.

# రోమా రాజ్య చక్రవర్తులు - క్రైస్తవం

జూలియస్ కైసరు : JULIUS CAESAR క్రీ. పూ. 46 - 44 రోమా ప్రపంచ ప్రభువు.

కైసరు ఔగుస్తు : CAESAR AUGUSTUS - క్రీ.పూ. 31 - క్రీ. శ. 14 ఈయన కాలంలో క్రీ.పూ. 4లో క్రీస్తు పుట్టాడు.

తిబేరి కైసరు : TIBERIUS క్రీ.శ. 14 - 37 ఈయన కాలంలో క్రీస్తు క్రీ.శ. 30లో సిలువ వేయబడ్డాడు. సంఘం పుట్టింది. 32లో స్తెఫను హతసాక్షి అయ్యాడు., పౌలు రక్షింపబడినాడు.

కలిగ్యులా చక్రవర్తి: CALIGULA క్రీ.శ. 37 - 41

క్లౌదియా : CLADIUS : క్రీ.శ. 41-54

నీరో : NERO : క్రీ.శ. 54-68 క్రైస్తవులను హింసించాడు. పేతురును, పౌలును చంపాడు.

గల్బా : GALBA : క్రీ.శ. 68-69

విటాల్లియస్ : VITTALLIUS : క్రీ. శ. 69

వేస్పాసియన్ : VESPASIAN : క్రీ.శ. 69-79 రాకుమారుడు తీతు రోమా సేనానిగా యెరూషలేమును నాశనం చేశాడు.

తీతు : TITUS : క్రీ.శ. 79-81

డొమిటన్ : DOMITIAN : క్రీ.శ. 81-96 క్రైస్తవులను హింసించాడు. యోహానును హింసించి పత్మాసు ద్వీపానికి పంపాడు. డొమిటన్ మొదలుకొని 305 సం॥ వరకు పాలించిన రాజులందరూ ఇంచుమించుగా క్రైస్తవులను హింసించారు.

| | |
|---|---|
| నెర్వా | : NERVA : క్రీ.శ. 96-98 |
| ట్రాజన్ | : TRAJAN : క్రీ.శ. 98-117 |
| హాడ్రియన్ | : HADRAIN: క్రీ.శ. 117-138 |
| ఆంటోని | : ANTONIUS PIUS : క్రీ.శ. 138-161 |
| మార్కస్ అరేలియస్: | MARCUS AURELIUS : క్రీ.శ. 161 - 180 క్రైస్తవులపై తీవ్ర దాడులు జరిగాయి. పై రాజుల కాలంలో రోమా సామ్రాజ్యం ఉన్నత దశలో ఉండింది. క్రీ.శ. 180 నుండి రోమా సామ్రాజ్యం బలహీన పడటం ప్రారంభమైంది. |
| కమోడోస్ | : COMMODUS : క్రీ. శ. 180-192<br>క్రీ.శ. 192 - 284 లో అంతర్యుద్ధాలు |
| సెప్టిమస్ | : SEPTIMIUS : క్రీ.శ. 192 - 211 క్రైస్తవులను హింసించాడు. |
| కరాకల్ల | : CARACALLA : క్రీ. శ. 211-217 క్రైస్తవాన్ని సహించాడు. |
| హెలియొగాబలస్ : | HELIOGABALUS : క్రీ.శ. 217-222 అన్ని మతాలు ఒకటేనని క్రైస్తవులను వ్యతిరేకించలేదు. |
| అలెగ్జాండర్ సివిరస్ : | ALEXANDER SEVERUS : క్రీ.శ. 222-235 క్రైస్తవులకు అనుకూలుడు. మొట్ట మొదట ఆరాధనా మందిరాన్ని కట్టించాడు. |
| మాగ్జిమినస్ | : MAXIMINUS : క్రీ.శ. 235 - 238 క్రైస్తవులను హింసించాడు. |
| గోర్డియన్ | : GARDIAN క్రీ.శ. 238-244 క్రైస్తవులకు చాలా అనుకూలుడు. |

| | |
|---|---|
| ఫిలిప్ | : PHILIP క్రీ.శ. 244-249 క్రైస్తవులకు చాలాఅనుకూలుడు. |
| డీసియస్ | : DECIUS క్రీ.శ. 249-251 క్రైస్తవులను భయంకరంగా హింసించాడు. |
| గాలస్ | : GALLUS క్రీ.శ. 251-253 కొద్దిగా హింసించాడు. |
| వాలేరియన్ | : VALERIAN క్రీ.శ. 253-260 క్రైస్తవులను హింసించాడు. |
| గల్లినస్ | : GALLIENUS క్రీ.శ. 260 - 268 క్రైస్తవులకు అనుకూలుడు. |
| రెండవ క్లాడియస్ | : CLADIUS II క్రీ.శ. 269-270 |
| అరేలియస్ | : AURELIUS క్రీ.శ. 270-275 క్రైస్తవులను హింసించాడు. క్రీ.శ. 275-284 రాజకీయ విరామకాలం (రాజులేని కాలం) |
| డయోక్లీషియన్ | : DIOCLETIAN క్రీ.శ. 284-305 క్రైస్తవులను అతి క్రూరంగా హింసించాడు. |
| కాన్‌స్టంటైన్ | : CONSTANTINE క్రీ.శ. 306-337 క్రీ.శ. 312లో రాజే క్రైస్తవుడయ్యాడు. అన్ని చోట్లా మందిరాలు కట్టించాడు. |
| కాన్‌స్టంటియస్ | : CONSTANTIUS క్రీ.శ. 337-361 |
| జూలియస్ | : JULIUS క్రీ.శ. 361-363 అన్య విగ్రహారాధన పునః ప్రారంభించాడు. |
| జోవియన్ | : JOVIAN క్రీ.శ. 363-364 క్రైస్తవ విశ్వాసాన్ని పునరుద్ధరించాడు. |
| వేలెన్స్ | : VALENCE క్రీ.శ. 364-378 |
| థియోడోసియస్ | : THEODOSIUS క్రీ.శ. 378-395 క్రైస్తవాన్ని దేశమంతటా చేశాడు. సంఘ సభ్యత్వం అందరికీ తప్పనిసరి అని తీర్మానించాడు. ఈ కాలంలో బిషప్ సిరిసియస్ ప్రపంచ |

క్రైస్తవ సంఘంపై తనకు సర్వాధికారం ఉన్నదని ప్రకటించాడు. అయితే 395లో రాజ్యం రెండుగా విభజింప బడినందువల్ల ఇది నిరాకరించ బడింది. థియోడోసియస్ కుమారులైన అర్కేడియస్, హానోరియస్‌లు తండ్రి మరణించాక క్రీ.శ. 395 లో రాజ్యాన్ని తూర్పు, పడమర రాజ్యాలుగా విభజించుకొని పరిపాలించారు. సంఘం కూడా రెండు భాగాలుగా విభజింప బడింది.

**పడమటి రాజ్యం :** హానోరియస్ 395 నుండి 423 వరకు వాలండీనియస్ 433 నుండి 455 వరకు పరిపాలించారు. చివరికి బార్బేరియన్ల వల్ల 476లో రాజ్యం పతనమైంది. ఆ పతనంలో నుండి పోపుల రాజ్యం ప్రారంభమైంది. బార్బేరియన్లు రాజ్యాన్ని చిన్న చిన్న రాజ్యాలుగా విభజించినందు వల్ల, క్రైస్తవ మతం స్వీకరించి నందువల్ల పోపు ఆధిపత్యం బలపడింది. అప్పటి నుండి ప్రపంచాన్ని 1300 యేండ్లు కాలం పాలించింది.

**తూర్పు రాజ్యం :** అర్కేడియస్ క్రీ.శ. 395 - 408 థియోడోసియస్ II క్రీ.శ. 408-450 అనాస్టాసియస్ క్రీ.శ. 491-518, జస్టీనియన్ క్రీ.శ. 527-565, చివరకు క్రీ.శ. 1453లో టర్కీ వారి చేతిలో ఓడి పూర్తిగా పతనమైంది.

**క్రైస్తవం లోని శాఖలు :** 1. రోమన్ కాథలిక్కులు.

2. గ్రీకు కాథలిక్కులు, (9వ శతాబ్దంలో రోమను కాథలిక్కుల నుండి వేరు పడినవారు)

3. ప్రొటెస్టెంటులు (16వ శతాబ్దంలో మార్టిన్ లూథర్ నుండి ప్రారంభం)

# ఏడు రాజ్యముల కాల వివరములు

1. ఐగుప్తు సామ్రాజ్యం క్రీ.పూ. 2500 - 1200

2. అష్షూరు రాజ్యం క్రీ.పూ. 900-606

బి.సి. 931 రెహబాము రాజు కాలంలో రాజ్యం రెండుగా విభజింపబడింది (1) 10 గోత్రాలు, ఇశ్రాయేలు వారు అనబడ్డారు. అష్షూరు చెరకు బి.సి. 732లోను 721లోను వెళ్ళినారు. వెనక్కి రాలేదు (2) 2 గోత్రములు (యూదా, బెన్యామీను) బబులోను చెరకు వెళ్ళి యూదులు అనబడ్డారు. క్రీ.పూ. 606 వెళ్ళి 536లో తిరిగి వచ్చిరి.

3. బబులోను రాజ్యం క్రీ.పూ. 606-536

4. మాదీయ పారశీక రాజ్యం : క్రీ.పూ. 536-330.

కోరేషు రాజు 536 - 527

కంబైసిస్ రాజు 529 - 521

దర్యావేషు I. 521 - 486

అహష్వేరేషు I. 486-465

అర్త హషస్త I. 465-424.

దర్యావేషు II. 423 - 405

అహష్వేరేషు II. 424

అర్తహషస్త II. 405 - 358,

అర్తహషస్త III 358-338

అర్సేసు III. 338-336,

దర్యావేషు III. 336 - 331

5. గ్రీకుల రాజ్యం క్రీ.పూ. 330-46

అలెగ్జాండర్ 330 - 323

నాలుగు రాజ్యాలు 323-30

(గ్రీసు, ఆసియా, సిరియా, ఐగుప్తు) కస్సేండరు - లిసిమేకస్, సెల్యూకస్, టాలమి.

6. రోము సామ్రాజ్యం క్రీ.పూ. 31-క్రీ.శ. 395

1) ఎఫెసు 70-170

2) స్ముర్న 170-312

3) పెర్గెము 312-606

7. పోపుల రాజ్యం క్రీ.శ. 325 నుండి 1900 వరకు

4) తుయతైర 606-1520

మూడవ బోనిఫేసు సార్వత్రిక బిషప్ కావడం. క్రీ.పూ. 609

5) సార్దీసు 1520 - 1750

6) ఫిలదెల్ఫియ 1750-1900

7) లవొదికయ 1900- ప్రభువు రెండవ రాకడ వరకు

**క్రీస్తు శకంలో మరి కొన్ని వివరాలు**

1. రోమీయుల స్వర్ణయుగం క్రీ.శ. 96-180

(నెర్వా, ట్రాజన్, హాడ్రియన్, ఆంటోనినస్, పియస్, మార్కస్..)

2. 50 మంది రాజులు రాజ్యానికై పోరాడటం 200-300

(యుద్ధం, కరువు, మరణములు) నెర్వానుండి డొమిషన్ వరకు వేలకొలది క్రైస్తవులు హత సాక్షులు కావడం.

3. ఈ పది మంది రాజులు మధ్య యుగంలో క్రైస్తవం శ్రమలపాలై హత సాక్షులు కావడం (నీరో 64-68, డొమిటస్ 95-96; ట్రోజన్ 100-115; అరూరియన్ 168-171; సివిరస్ 203-210; మాక్సిమిస్ 235-237; డిసియస్ 250-253; వలేరియస్ 257-260; అరూరియస్ 276; డయోక్లిషన్ 307-310)

4. కాన్‌స్టాంట్‌టైన్ క్రైస్తవుడు కావడం క్రీ.శ. 312.

5. రోమా రాజ్యం రెండు భాగాలుగా విభజింపబడటం - 396

1) తూర్పు భాగం - రోము ముఖ్యపట్టణము

2) పడమర భాగం - కాన్‌స్టాంటి నోపిల్ ముఖ్యపట్టణం

3) 7వ శతాబ్దంలో మహ్మదీయుల వశమైన ఆసియా - ఆఫ్రికాలోని భాగాల్ని మూడవ భాగంగా లెక్కింతురు.

6. బార్బేరియన్ వాసులైన గోతులు ఇటలీలో రక్తపాతం సృష్టించి పట్టణాలని తగుల బెట్టడం - 409.

7. వేండల్స్ అనేవారు యుద్ధ నౌకలను సిద్ధం చేసి రోమా నౌక దళాన్ని నాశనం చేశారు - 422.

8. మధ్య ఆసియా వాడైన అత్తిలాడనుబె, రైన్, పో, మర్న - నదుల దగ్గర రోము వారిని ఓడించి రక్తాన్ని కాలువలుగా పారించాడు. 440

9. ఒడేసర్ రోమును పట్టుకోవడం - 476,

10. మహమ్మద్ మక్కాలో పుట్టడం - 570

మదీనాకు వెళ్ళడం - 622

సైన్యంతో రాజ్యములను జయించడం - సిరియా - 634

యోరూషలేము - 637

ఐగుప్తు - 638

స్పెయిన్ - 711

పర్షియా - 640

ఆఫ్రికా - 689

(ఆసియా - ఆఫ్రికా రాజ్యాల పతనం - 634-689)

11. అరేబియా - మిడతల ప్రదేశం

మహమ్మదీయు మత వ్యాప్తికై కృషి జరగటం. 634-786

12. నికయసంఘ కౌన్సిల్ సభలో విగ్రహారాధన మంజూరు - 787

హరవాల్డ్ రషీద్ యుద్ధాలు మాని శాంతి జీవితం గడుపుట - 786-809

13. అరబ్బుల పాలన - 630-1058

14. యూఫ్రటీస్ నుండి టర్కీవారు వచ్చి అరబ్బులను జయించి పాలించుట - 1057

రోములోని సంఘ కౌన్సిల్ సభలో పోపుద్వారా బిషప్పుల నియమము - 1123

15. కాన్‌స్టాంటి నోపిల్ యుద్ధం (తుపాకి) - 1453

టర్కీవారికి, తూర్పు రోమా సామ్రాజ్యానికి యుద్ధం

సంవత్సరం + నెల + దినం : 396= 1453-1057

16. ముద్రించబడ్డ మొదటి పుస్తకం - 1446

17. లూథర్ బహిరంగ సేవ - 1520

లూథర్ మరణం - 1546

18. ఫ్రాన్స్ రాజాజ్ఞచే పోపు 70,000 మందిని చంపడం, ఊరేగింపుగా వెళ్ళి మందిరంలో స్తుతి కూటం జరుపుకోవడం. రాజుకు కానుకలు పంపడం - 1572

19. HUGUENOTS ఏకమై పోపు నెదిరించి ఆరాధన పరంగా స్వాతంత్ర్యం సంపాదించిరి. - 1598

20. అన్యులు పరిశుద్ధ పట్టణాన్ని (యెరూషలేము) కాలితో త్రొక్కడం - 1260 సం. క్రీ.శ. 637-1897.

21. ZIONISTS సంస్థ ఏర్పడటం - 1897.

22. యెరుషలేము బ్రిటీష్‌వారి వశమగుట - 1917

23. యెరూషలేము స్వాతంత్ర్యం 1947

24. 6 దినాల యుద్ధం 1967

25. మూడవ బోనిఫేస్ సార్వత్రిక బిషప్‌గా కిరీటం ధరించడం - 607

26. పోపుల రాజరికం నెపోలియన్ ద్వారా తొలగడం 1869.
    పోపుల రాజరికపు కాలము 1260 సం॥ (సుమారు 607 నుండి 1869 వరకు)

27. ముస్సోలిని వల్ల వాటికన్ స్వయం ప్రతిపత్తి పొందడం - 1729

28. క్రైస్తవ మంతటిని ఒకే సంఘం క్రిందకు తెచ్చుటకై చివరి పెద్ద ప్రయత్నం వాటికన్‌లో జరిగినది 1962 అక్టోబరు 11న.

# ప్రాచీన యుగ సంఘ చరిత్ర

సంఘం అనే పదం గ్రీకు భాషలోని ఎక్లీసియా (Ekklesia) పదం అనువాదం. EK మరియు Klesia అంటే (Called out) బైటకు పిలువబడిన అని అర్థం.

115 సార్లు నూతన నిబంధనలో ఈ పదం ఉపయోగింపబడింది.

మూర్ఖులైన ఈ తరం వారి నుండి మీరు వేరై రక్షణ పొందండి. (అపో. 2:40).

మీరు అవిశ్వాసులతో కలసి ఉండకండి. మీరు వారి మధ్య నుండి బయలు దేరి ప్రత్యేకంగా ఉండండి. (2 కొరింథీ 6:14-18).

అపో 2వ అధ్యాయంలో క్రీ.శ. 30వ సం॥లో రక్షింపబడినవారు, అంటే నమ్మి - బాప్తిస్మం పొంది సంఘంలో చేర్చబడినవారు, అపోస్తలుల బోధనలో - సహవాసంలో - ప్రార్థనలో ఎడతెగక ఇంటింటా రొట్టె విరుచుచూ కొనసాగు చుండిరి. (అ.కా. 2:41-47).

అ.కా. 2:38 -42 ప్రకారం యెరూషలేములో సంఘం స్థిరపడింది. పిదప సువార్త భూదిగంతాల వరకు 2వ, 3వ పౌలు సువార్త యాత్రలలో ప్రకటింప బడింది. సంఘాలు ఏర్పడి స్థిరపడినాయి. అపోస్తులుల ద్వారా సంఘ సత్యాలు నేర్పించబడినాయి. పత్రికలు రాయబడ్డాయి. ఇంచుమించు క్రీ.శ. 96వ సం॥ వరకు నూతన నిబంధన గ్రంధాలన్నీ రాయబడి సంఘ సంపూర్ణ స్థితికి దోహదమయ్యాయి.

మొదటి శతాబ్దకాలంలోని సంఘము సేవ వివరములను క్లుప్తంగా చూతము.

# క్రొత్త నిబంధన కాల వివరముల పట్టిక

| | | |
|---|---|---|
| క్రీ.పూ. 37 | : | మహా హేరోదు యెరూషలేముకు రాజు కావడం. |
| 31 | : | కైసరు ఔగుస్తు రోమా చక్రవర్తి కావడం. |
| క్రీ.పూ. 4 | : | క్రీస్తు పుట్టుక |
| క్రీ.పూ. 3 | : | హేరోదు మరణం. రాజ్యాన్ని అర్కెలా (ఇదూమదును) అంతిప హేరోదు (గలిలయ, పెరయను) ఫిలిప్పు (త్రికోనీతిని) పంచుకోవడం. |
| క్రీ.శ. 14 | : | ఔగుస్తు మరణం. తిబేరి కైసరు రోమా చక్రవర్తి కావడం. |
| క్రీ.శ. 26 | : | పొంతి పిలాతు యూదయ గవర్నరు కావడం. |
| 30 | : | క్రీస్తు మరణం. |
| 32 | : | స్తెఫను మరణం. దమస్కు మార్గంలో పౌలు రక్షణ. పౌలు దమస్కుకు - అరేబియాకు దమస్కుకు వెళ్ళడం. |
| 35 | : | పౌలు యెరూషలేముకు వెళ్ళడం. పౌలు తార్సుకు వెళ్ళి సిరియా కిలికియాలో ప్రకటించుట. |
| 37 | : | తిబేరి మరణం. కలిగ్యులా రోమా చక్రవర్తి కావడం. |
| 41 | : | కలిగ్యులా మరణం, క్లౌదియా రోమా చక్రవర్తి కావడం. |
| 41 | : | హేరోదు అగ్రిప్ప యూదయ సమరయులకు రాజు కావడం. |

**44** : యాకోబును హేరోదు ఖడ్గంతో చంపడం.

**44** : హేరోదు అగ్రిప్ప మరణానంతరం యూదయ రోమా గవర్నర్లచే పరిపాలింపబడటం.

**44-45** : పౌలు అంతియోకయకు వచ్చి ఒక సంవత్సరముండటం. యెరూషలేముకు బర్నబాతో కలసి వెళ్ళి పేదలకై ప్రోగు చేయబడిన సహాయం అపోస్తులుల కివ్వడం.

**46** : పౌలు అంతియోకయ సంఘంచే సువార్త కప్పగింపబడటం.

**46-49** : పౌలు యొక్క మొదటి సువార్త యాత్ర (కు ప్ర)(సలామి, పాపు) (పంఫూలియా) (పెర్గె) (గలతీయ) (అంతియోకయ,) (ఈకొనియ), (లుస్త్ర), (దెర్బె), (లుస్త్ర) (ఈకొనియ) (పెర్గె) (అత్తాలియా).

**47** : యాకోబు పత్రిక వ్రాయడం.

**49** : పౌలు గలతీయులకు పత్రిక (49-57) (?)

**50** : యెరూషలేములో సున్నతిని గూర్చిన సభ.

**50-53** : పౌలు రెండవ సువార్త యాత్ర (గలతీయ) (మాసిదోనియా) ఫిలిప్పీ, థెస్సలోనిక, బెరయ (గ్రీసు), ఏథెన్సు, కొరింథీ, కెంక్రెయ (ఆసియా) ఎఫేసు యెరూషలేము అంతియోకయకు మళ్ళీ రావడం.

**52** : క్లౌడియా చక్రవర్తి యూదులను రోమానుండి వెళ్ళ గొట్టడం.

**52** : కొరింథు నుండి 1 థెస్సలోనికయుల పత్రిక రాయడం.

**52** : ఫేలిక్సు యూదయ గవర్నరవడం

53 : కొరింథు నుండి 2 థెస్సలోనికయుల పత్రిక రాయడం.

54 : క్లౌదియా మరణం. నీరో చక్రవర్తి కావడం.

54-57 : పౌలు మూడవ సువార్త యాత్ర ఎఫేసు మాసిడోనియా, గ్రీసు, మాసిడోనియా త్రోయ యెరూషలేము చేరి బంధింపబడటం.

56 : పౌలుచే ఎఫేసు నుండి 1కొరింథీ పత్రిక వ్రాయబడి స్తెఫనుచే పంపబడింది. (1కొరింథి 16:17).

57 : పౌలుచే మాసిడోనియా నుండి 2 కొరింథీ పత్రిక వ్రాయబడి తీతుచేత పంపబడింది (2 కొరింథి 2:13).

57 : పౌలుచే కొరింథు నుండి రోమా పత్రిక వ్రాయబడి ఫీబే ద్వారా పంపబడింది (రోమా 16:1).

58-59 : పౌలు కైసరయలోని కావలిలో నుండటం.

59 : ఫేస్తు గవర్నరవడం

60 : పౌలు బంధీగా రోముకు ప్రయాణం

60 : పేతురుచే మొదటి పత్రిక వ్రాయబడటం.

61-62 : పౌలు రోములో మొదటి చెర

61 : పౌలుచే రోము చెరనుండి ఎఫెసీ పత్రిక వ్రాయబడి తుకికు ద్వారా పంపబడింది. (ఎఫెసీ 6:21) చెరలోనే కొలస్సయిలకు పత్రిక వ్రాయబడి ఎపఫ్రా ద్వారా పంపబడింది. ఫిలేమోను పత్రిక వ్రాయబడటం ఒనేసీము ద్వారా పంపబడుట.

62 : పౌలుచే రోము చెరనుండి ఫిలిప్పీ పత్రిక వ్రాయబడి ఎపఫ్రొదితు ద్వారా పంపబడినది ఫిలి. 4:18.

62 : ప్రభువు సహోదరుడైన యాకోబును మతాధికారులు దేవాలయంలో దుడ్డు కర్రతో కొట్టి చంపారు.

63-64 : పౌలు చెరనుండి విడుదల పొందిన కాలం.

63 : మార్కు సువార్త వ్రాయడం (57-63) (?)

63 : లూకా సువార్త వ్రాయడం.

63 : పౌలుచే మాసిడోనియా నుండి 1 తిమోతి పత్రిక వ్రాయబడింది.

64 : పౌలుచే క్రేతు నుండి తీతు పత్రిక రాయబడింది.

65-66 : పౌలు రోములోని రెండవ చెర.

66 : యూదా పత్రిక వ్రాయడం.

66 : మత్తయి సువార్త వ్రాయడం.

66 : పౌలుచే 2 తిమోతి పత్రిక రాయబడింది.

66 : పేతురుచే రెండవ పత్రిక వ్రాయబడటం

66 : పేతురు రోమాలో నీరో చక్రవర్తిచే తలక్రిందులుగా శిలువ వేయబడటం.

66 : పౌలుచే హెబ్రీ పత్రిక వ్రాయబడటం.

66 : తద్దయి సువానీర్ స్థలములో రంపంతో కోయబడి చనిపోయాడు.

67 : పౌలు నీరో చక్రవర్తిచే శిరశ్చేదన చేయబడి హతసాక్షి అయ్యాడు.

68 : మార్కుపై అలెగ్జాండ్రియా లోని విగ్రహారాధకులు తమ పండుగ సందర్భంగా దాడి చేశారు. అతన్ని వీధుల వెంబడి ఈడ్చుకొచ్చి ప్రాణంతో ఉండగానే కాగడా వలె వెలిగించారు. మార్కు చాలా బాధపడి మరణించాడు.

68 : నీరో మరణం.

68 : బర్తలోమయి చర్మం ఒలిచి సిలువ వేయబడి మరణించాడు.

69 : అంద్రేయ - పత్రోస్ పట్టణంలో శిలువ మీద రెండ్రోజులు వ్రేలాడి మరణించాడు.

72 : తోమా మద్రాసులోని కాళికాదేవి పూజారులు బల్లెంతో పొడవగా సెయింట్ థామస్ మౌంటు చేరి మరణించాడు.

84 : లూకా చివరి రోజుల వరకు సేవచేసి బోవధ్యా (మాసిడోనియా)లో మరణించగా సమాధి చేయబడ్డాడు.

87 : శిష్యుడైన ఫిలిప్పును హియరపోలిలో పీఠాధిపతులు సిలువకు కట్టి రాళ్ళు విసరగా ప్రాణం విడిచాడు.

90 : మత్తయి డామిటన్ చక్రవర్తి కాలంలో ఈటెతో పొడవబడి మరణించాడు.

90 : యోహాను సువార్త వ్రాయబడటం.

90 : 1, 2, 3, యోహాను పత్రికలు వ్రాయబడటం.

96 : యోహానుచే ప్రకటన గ్రంథం వ్రాయబడటం.

97 : తిమోతి ఎఫేసులోని అర్తెమీదేవి గుడిలో విగ్రహారాధనకు వ్యతిరేకంగా బోధన చేశాడు. సహించని గుడిలోని వారు

కర్రలతో రాళ్ళతో కొట్టిచంపారు.

100 : యోహాను 95 సం॥ మరుగుతున్న నూనెలో వేయబడి హాని చెందక ద్వీపాంతర వాస శిక్ష పొంది, విడుదలై 100వ సం॥లో ఎఫేసులో సహజ మరణం పొందాడు.

? : యాకోబు అల్పయి కుమారుడు. సిరియా సంఘ అధ్యక్షుడుగా క్రీస్తును గూర్చి బోధిస్తుండగా రాళ్ళచేత కొట్టబడి యెరూష లేములో పాతి పెట్టబడ్డాడు.

? : బర్నబా : కుప్రలోని సంఘ అభివృద్ధిని బట్టి హత్య చేయబడగా మార్కు శరీరాన్ని సలామిలో పాతిపెట్టాడు.

గమనిక :- (?) గుర్తు ఖచ్చితమైన సంవత్సరం తెలియదని సూచిస్తున్నది.

# అపోస్తులులు - మిగిలిన మొదటి శతాబ్ద ప్రముఖుల క్లుప్త చరిత్ర మరణ విధానం

**పేతురు :** యెరూషలేము సంఘ అధ్యక్షుడిగా ఉండి చివరి దినములలో పేతురు రోమాకెళ్ళాడు. క్రైస్తవులు నీరోచక్రవర్తి వలన పడుచున్న హింసలు చూడలేక రోమా నుండి పారిపోతుండగా క్రీస్తు దర్శన మిచ్చాడు. ప్రభువా! ఎక్కడి కెళ్తున్నావని పేతురు అడగ్గా రోమాలో సిలువ వేయబడటానికని క్రీస్తు సమాధానమిచ్చాడు. పేతురు సిగ్గుతో వెనక్కి మరలి రోమా కొచ్చాడు. అక్కడ అరెస్టు చేయబడినాడు. 9 నెలలు కారాగార వాసం అనుభవించి చెరసాల అధికారులను క్రీస్తు సన్నిధికి నడిపించాడు.

చివరకు సిలువ వేయబడ వలసి ఉండగా ప్రభువు వలె సిలువ వేయబడ్డానికి తనకెట్టి అర్హత లేదని చెప్పి - తల క్రిందులుగా సిలువ వేయుమని కోరాడు. క్రీ.శ. 66 రోమాలోని కొండ మీద పేతురు కోరిక మేర తల క్రిందులుగా సిలువ వేయబడినాడు.

**పౌలు :** కిలికియలోని తార్సు పట్టణంలో జన్మించాడు. క్రీ.శ. 30వసం॥ ప్రభువైన యేసు మరణం - ఆరోహణం - పరిశుద్ధాత్మ దేవుడు భూలోకానికి పంపబడటం అనేక మంది రక్షింపబడటం బూటకమని భావించాడు యౌవనుడైన పౌలు.

తాను ఒక నిష్టగల పరిశుద్ధుడుగాను, ధర్మ శాస్త్రం ప్రకారం అనింద్యుడుగాను జీవించి గమలియేలు పాదాల దగ్గర వేదాంత విద్యను అభ్యసించి క్రైస్తవ మతాన్ని రూపు మాపడం కోసం క్రైస్తవులను

హింసిస్తున్నట్లుగా [illegible] ప్రవర్తించాడు. స్తెఫనును రాళ్ళతో కొట్టి చంపించాడు. ఈ తలంపుల తోనే దమస్కుకు వెళ్తూ మార్గంలో ప్రభువైన యేసును చూచి క్రీ.శ. 32న రక్షణ పొందాడు. అరేబియాలో మూడేండ్లు గడిపి ప్రభువు హృదయాన్ని తెలుసుకొన్నాడు. తర్వాత తార్సు కెళ్ళి చాలా కాలం సిరియా, కిలికియా దేశాలలో క్రీస్తు సువార్తను ప్రకటించాడు.

క్రీ.శ. 46లో అంతియొకయు సంఘంలో సువార్త కప్పగింపబడినాడు. 46-49 వరకు మొదటి సువార్త యాత్ర, 50-53 వరకు రెండవ సువార్త యాత్ర 54-57 వరకు మూడవ సువార్త యాత్ర చేశాడు.

ఆ తర్వాత యెరూషలేములో బంధింపబడి రెండేండ్లు కైసరయలోని కావలిలో గడిపాడు. క్రీ.శ. 60లో రోముకు ప్రయాణం. రోములో రెండేండ్లు మొదటి చెర 61-62, కొద్ది కాలం విడిచి పెట్టబడినాడు. 63-64 అనేక ప్రాంతాలు తిరిగి సువార్తను ప్రకటించాడు. పిమ్మట రెండవ మారు (65-66) రోము చెరలో ఉన్నాడు. ఆపై 67లో నీరో చక్రవర్తి ద్వారా శిరఛ్ఛేదన చేయబడి హతసాక్షి అయ్యాడు. జీవిత, కాలంలో పౌలు బైబిలు నందలి 14 పత్రికలను రాశాడు.

**అంద్రేయ :** ఈయన కాకసీయ కొండ (ప్రస్తుతమిది రష్యా దేశంలోని జార్జియా రాష్ట్రంలో ఉంది) చిన్న ఆసియా (యిస్తాంబుల్) గ్రీసు, మాసిడోనియా ప్రాంతాలలో సేవ చేశాడు. పత్రోస్ పట్టణాధిపతి యేజయేడిస్ భార్యకు సువార్త చెప్పి ఆమెను రక్షణానుభవానికి నడిపించాడు. యేజయేడిస్ అంద్రేయను సువార్త సేవ మానమని బెదిరించాడు. చివరకు "×" ఆకారం గల శిలువపై రెండు రోజులు వ్రేలాడ దీయుగా, అక్కడికి వచ్చే వారికి సాక్ష్యమిచ్చి క్రీ.శ. 69 నవంబర్

నెల చివరి రోజున క్రీస్తూ! నన్ను చేర్చుకో" అని ప్రార్థించి హతసాక్షిగా మరణించాడు.

**యాకోబు** : క్రీ.శ. 44లో స్పెయిన్‌లో సేవ ముగించుకొని యెరూషలేముకు చేరాడు. ఇక్కడ క్రీస్తు సువార్తను ప్రచురిస్తుండగా ఉగ్రుడైన హేరోదు రోమా సామ్రాజ్యానికి తన మద్దతు తెలియజేస్తూ యాకోబును శిరచ్ఛేదం చేశాడు (అ.కా. 12అ.)

**యోహాను** : యోహాను చివరి దినాలలో ఎఫెసు సంఘ అధ్యక్షుడిగా ఉండి యేసు తల్లి అయిన మరియను ఆమె మరణించేవరకు ఎఫెసులో ఉంచి ఆదరించాడు. మరియ గృహం ఇప్పుడు కూడా ఎఫెసులో ఉంది. ఎఫెసులో ఉండగా యోహాను సువార్తను వ్రాశాడు. డోమిటన్ చక్రవర్తి కాలంలో యోహాను బంధింపబడి రోముకు కొనిపోబడి మరుగుతున్న నూనెలో విసరి వేయబడ్డాడు. అతనికి ఎటువంటి హాని జరగనందున పత్మాసు ద్వీపానికి ప్రవాసం పంపబడ్డాడు. అక్కడ ప్రకటన గ్రంథాన్ని పొందాడు. క్రీ.శ. 96వ సం॥లో చక్రవర్తి ద్వారా విడుదల చేయబడి ఎఫెసునకు తిరిగి వచ్చాడు ప్రకటన వ్రాసాడు. క్రీ.శ. 100 వ సం.లో సహజ మరణం పొందాడు.

**ఫిలిప్పు** : రష్యాలోను, చిన్న ఆసియాలోను సేవచేసి చివరకు హియెరాపొలి పట్టణం చేరాడు. అక్కడిరాజు ఒక పెద్ద సర్పాన్ని దేవుని అవతారమని పూజిస్తూ ఉండేవాడు. ఆ సర్పం కాటుకు రాజకుమారులు అనేకులు మరణించగా వారిని ఫిలిప్పు బ్రతికించాడు. దానిని చూచి సహించని పీఠాధిపతులు ఫిలిప్పును సిలువకు కట్టేశారు. సిలువలో వ్రేలాడు తుండగా రాళ్ళు విసిరారు. వారిని క్షమించమని దేవుని ప్రార్థిస్తూ తన 87వ యేట ప్రాణం విడిచాడు.

**బర్తలోమయి :** బర్తలోమయి ఉత్తర ఇండియాలో పడమటి తట్టు (బొంబాయి) లో కల్యాన్ ప్రాంతంలో సేవచేసినట్లు చెప్పబడుతున్నది. తరువాత ఉత్తర ఆఫ్రికాలోను, ఆర్మేనియా దేశాలలోను సేవచేశాడు. క్రీ.శ. 66లో రాజు కుమార్తెకు వచ్చిన మెదడు జబ్బును గూర్చి ప్రార్థించి బాగుచేశాడు. రాజు పూజించిన దయ్యాన్ని వెళ్ళగొట్టాడు. రాజు మరికొందరు బాప్తిస్మం స్వీకరించారు. అయితే కోపోద్రిక్తులైన పూజారులు రాజుయొక్క సహోదరునికి మొర పెట్టగా అతడు బర్తలోమయి బ్రతికి ఉండగానే చర్మం ఒలిపించి తలక్రిందులుగా శిలువ వేయించాడు. ఈ విధంగా క్రీ.శ. 60లో ఘోర హింసలతో హతసాక్షిగా అయ్యాడు.

**తోమా :** క్రీ.శ. 62లో మలబారు సముద్రతీర మందున్న క్రాంగనూర్ (ముస్సరీస్) ఓడరేవు చేరి ఆ ప్రాంతంలో పనిచేసి సంఘాన్ని స్థాపించాడు. కొంత కాలం చైనాలో సేవచేసి మళ్ళీ మద్రాసు పట్టణ ప్రాంతం చేరి సేవ చేయనారంభించాడు. కాళికా దేవి పూజారులు ఆయనను చంపడానికి పన్నాగం పన్ని లిటిల్ మౌంటన్ స్థలంలో ప్రార్థించడానికి తోమా వెళ్ళగా ఆయనను బల్లెంతో పొడిచారు. అక్కడి నుండి ప్రాకుతూ ప్రస్తుతం పిలవబడుతున్న సెయింట్ థామస్ మౌంట్ చేరి అక్కడ నాటబడిన సిలువను హత్తుకుని క్రీ.శ. 72వ సంవత్సరం జూలై 3వ తేది మరణించాడు. సుమారు రెండవ శతాబ్దారంభం నుండి కేరళలో సిరియన్ క్రైస్తవ సంఘం కొనసాగుతున్నది.

**మత్తయి :** మత్తయి ఇతియోపియా లోను, ఐగుప్తులోను సేవచేసి, క్రీ.శ. 90వ సం॥లో డొమిటన్ చక్రవర్తి కాలంలో ఈటెలేక ఖడ్గం చేత చంపబడి హత సాక్షిగా మరణించాడు.

**అల్ఫయి కుమారుడయిన యాకోబు** : సిరియా సంఘ అధ్యక్షుడిగా ఉండినాడు. క్రీస్తును గూర్చి బోధించిన యాకోబు రాళ్ళతో కొట్టబడి చంపబడ్డాడు. యెరూషలేములో పాతిపెట్టబడ్డాడు.

**తద్దయి అను లెబ్బయి కనానీయుడైన సీమోను** : వీరిరువురు ఆర్మేనియా ప్రాంతంలో సేవచేసి చివరి రోజుల్లో పారశీక దేశంలో కాలం గడిపాడు. కానానీయుడైన సీమోను తద్దయి అను లెబ్బయితో కలసి సేవ చేశాడు. సువానీర్ అనే స్థలంలో క్రీ.శ. 66వ సం. లో సీమోనును రంపంతో కోసి చంపారు. ఇరాన్ దేశంలోని కారకెలిస్ గ్రామంలో ఇద్దరి శరీరాలు సమాధిలో ఉంచబడ్డాయి.

**బర్నబా** : సంఘ అభివృద్ధి సహించని యూదులు కుప్రలో బర్నబాను దారుణంగా హత్య చేశారు. మార్కు మృత దేహాన్ని రహస్యంగా తెచ్చి సలామిలో పాతిపెట్టాడు.

**లూకా** : చివరి దినాలలో మాసిడోనియా ప్రాంతాలలో సేవ చేసి 84వ యేట బోవవ్యా గ్రామంలో మరణించాడు. డీప్స్ పట్టణంలో తెల్ల పింగాణితో కట్టబడిన సమాధిలో పాతి పెట్టబడ్డాడు.

**మార్కు** : పౌలు, పేతురు, బర్నబా మరణాల తర్వాత అలెగ్జాండ్రియా కెళ్ళిన మార్కు సంఘ ఎదుగుదలను చూచి దేవుని స్తుతించాడు. క్రీ.శ. 68 సం॥లో విగ్రహారాధికులు క్రైస్తవులపై విజృంభించారు. సరాబీస్ అనే పండుగ సందర్భంగా మార్కుపై దాడిచేసి పట్టుకుని మెడకు తాడు కట్టి వీధులలో ఈడ్చుకొని వెళ్ళి కాగడాను వెలిగించినట్లు ప్రాణంతో ఉండగానే మార్కును వెలిగించారు. భయంకర వేదన అనుభవించి మార్కు ప్రాణం వదిలాడు. మృత దేహం ఆలయంలోని రాతి సమాధిలో పాతి పెట్టబడింది.

**సువార్తికుడైన ఫిలిప్పు** : ఏడుగురిలో ఒకడు సువార్తికుడైన ఫిలిప్పు చివరి రోజులో ట్రెయిలీన్ అనే పట్టణంలో సంఘ అధ్యక్షుడిగా ఉండి మరణించాడు.

**తిమోతి** : ఎఫేసులో ఉండి సేవ చేశాడు. చివరి దినాలలో అర్తమిదేవి గుడి సమీపంలో క్రీ.శ. 97వ సం॥లో విగ్రహారాధనకు వ్యతిరేకంగా బోధిస్తుండగా గుడికి సంబంధించిన వారు దుడ్డు కర్రలతో మోది రాళ్ళను విసరి చంపారు.

**ప్రభువు సహోదరుడైన యాకోబు** : సంఘానికి మూల స్తంభంగా బ్రతికినాడు. యూదుల మధ్య పొరపొచ్చాలు కలిగి వుండినందువల్ల యూదా మత నాయకులు సహించలేక పోయారు. పగబట్టినారు. చంపడం కోసం తగిన సమయం కోసం ఎదురు చూడ్డం మొదలు పెట్టిరి. రోమా గవర్నరు బెస్టస్ హఠాత్తుగా మరణించిన తరువాత అతని స్థానంలో ఇంకొకరు పదవీ బాధ్యతలు స్వీకరించని సమయంలో గవర్నరుగా ఉంటానని ప్రధాన యాజకుడు ముందుకు వచ్చి బాధ్యత స్వీకరించాడు.

ప్రధాన యాజకుడు బాధ్యతలు స్వీకరించాక యాకోబుకు మరణ శిక్ష విధించాడు. దేవాలయం శిఖరంపై వరకు ఈడ్చుకు వెళ్ళి క్రీస్తును తృణీకరించమని యాకోబును పలు హింసలకు గురిచేశారు. యాకోబు క్రీస్తును తృణీకరించడానికి బదులు వారికి క్రీస్తును గూర్చిన సాక్ష్యం చెప్పనారంభించాడు. యాకోబుతో వచ్చిన యూదుల హృదయాలు కరిగాయి. దానితో మండిపడిన యూదా మతాధికారులు యాకోబును క్రిందికి నెట్టి రాళ్ళు రువ్వారు. అప్పటికి యాకోబు ప్రార్థించు చుండగా సహించని మతాధికారులలో ఒకరు ఆలయంలో బట్టలు ఉతకటానికి

ఉపయోగించే దుడ్డు కర్రతో కొట్టగా క్రీ.శ. 62లో యాకోబు ప్రాణం విడిచాడు.

వెస్పేషియన్ రాజు కాలంలో యెరూషలేము దేవాలయం క్రీ.శ. 70లో నాశనం చేయబడింది. డోమిటన్ చక్రవర్తి యోహానును పత్మాసు ద్వీపానికి పరవాసిగా చేయగా వెస్పేషియన్ కాలంలో యోహాను ప్రకటన గ్రంథం నేర్చుకుని క్రీ.శ. 96 సం॥లో విడుదలైనాడు. అటుపిమ్మట ఎఫెసు పట్టణంలో ఉండి ప్రకటన గ్రంథాన్ని వ్రాశాడు. క్రీ.శ. 70-170వ సం. వరకు ఉండిన సంఘాన్ని ప్రకటన గ్రంథంలో **ఎఫెసు సంఘ** కాలంగా చూడగలం. ఈ కాలం నుండి క్రీ.శ. 312 వరకు ఇంచు మించు చక్రవర్తులందరూ క్రైస్తవులను హింసించారు. కొందరిని చెరసాలలో పెట్టారు. మరి కొందరిని చంపారు. ఇంకొందరిని చిత్రహింసల పాలు చేశారు. ఇది క్రీ.శ. 170-312 **స్ముర్న సంఘ కాలం** (ప్రక. 2:9-11). శ్రమ, దరిద్రత, చెరసాల. "పది దినముల శ్రమ కలుగును" అని చెప్పిన స్ముర్న సంఘ సమయం పది రోజుల శ్రమను ఈ కాలమంతటిలోని శ్రమగాను లేదా 10 మంది రాజుల కాలంలో జరిగిన శ్రమలతోను పోల్చవచ్చును. డయోక్లిషన్ రాజు పాలనలోని చివరి 10సం. స్ముర్న కాలం. ఈ కాలంలో విశ్వాసులు భూమిలో 8-10 అడుగుల లోతు గుహలను ఏర్పరుచుకుని దాక్కొన్నట్లుగా, ప్రభువు నారాధించడానికి వాడుకున్నట్లుగా, అంతేగాక సమాధులను కూడా గుహలలోనే ఏర్పాటు చేసుకొన్నట్లు చూడగలం. ఈ కాలంలో క్రైస్తవులు రోమా రాజ్యపు జనాభాలో సగమగునంతగా విస్తరించారు. ఇంత వరకు సంఘం స్వయం ప్రతిపత్తిని కలిగి కాపరులు అనబడే పెద్దలచే పాలించబడింది. కాలం గడుస్తున్న కొలది వారిల్లో ప్రముఖుడు అధ్యక్షుడు మిగిలిన వారు కాపరులని పిలువ బడ్డారు.

క్రీ.శ. 300 సం.లకు కొంత ముందు అధ్యక్షుడు చుట్టూ ఉన్న సంఘ కాపరులపై ఆధిపత్యం పొంది బిషప్ పేరుతో ప్రాంతీయ అధికారి అయ్యాడు. స్థిరత్వం లేక రాజ్య కాంక్ష పెచ్చి ఒకరి నొకరు చంపుకొంటున్నందు వల్ల క్రీ.శ. 300 సం. నుండి రోమా చక్రవర్తుల స్థానం నిలువ లేక పోయింది. క్రీ.శ. 312వ సం॥ అక్టోబరు 27న అప్పటి కాన్‌స్టంటైన్ చక్రవర్తి యుద్ధానికి వెళ్ళుతూ రోమా పట్టణానికి వెలుపల ఆకాశంలో సిలువను గూర్చిన దర్శనాన్ని "సిలువ పై జయము" అనే మాటను చూచాడు. సిలువ ధ్వజం క్రింద యుద్ధం చేయ నిశ్చయించుకుని యుద్ధం చేసి విజయం సాధించాడు. ఈ కారణం చేత సంఘ చరిత్రలో పెద్ద మార్పు కలిగింది. క్రీ.శ. 313 వ సం॥లో కాన్‌స్టంటైన్ గారి ఆజ్ఞ మేరకు క్రైస్తవులకు తమ మతంలో కొనసాగే స్వాతంత్ర్యం లభించింది. రాజ్యంలోని ఉన్నత పదవులలో క్రైస్తవులను నియమించాడు. క్రైస్తవ సేవకులు పన్ను కట్ట నవసరం లేదని సైన్యంలో చేరనక్కర లేదని ఆజ్ఞాపించాడు.

మందిరాలు కట్టుకోవటానికి ప్రోత్సహించి సహాయం చేశాడు. ~~బాప్తిస్మం~~ తీసుకున్న వారికి ఉద్యోగాలు, వస్త్రాలు, బంగారు నాణాలు ఇవ్వడం ప్రారంభించాడు. తానే క్రైస్తవుడై తన కొలువులోని వారు క్రైస్తవాన్ని స్వీకరించవలెనని ఆదేశించాడు. రోమాలోని వారు విగ్రహారాధనను విడిచి పెట్టాడానికి ఇష్టపడనందున తన రాజ్య ముఖ్య పట్టణాన్ని కాన్‌స్టంట్ నోపిల్‌కు మార్చాడు. కాన్‌స్టంట్ నోపిల్ నందలి సంఘానికి రాజ పోషకుడయ్యాడు. అనేక బైబిలు ప్రతులు వ్రాయబడేటట్లు ఆజ్ఞా పించాడు. క్రైస్తవుల ఆరాధనా దినమైన ఆదివారాన్ని సెలవు దినంగా చాటించాడు. సంఘానికి వెళ్ళడానికి శెలవు మంజూరు చేసి, ఆదివారం విరామ సమయంగా ఆరాధన దినంగా ఉండేటట్లు చేశాడు.

బానిసలకు ఆదివారం విరామ దినం కావడం ఎంతో మేలు జరిగింది.

ఈ కాలంలో సన్యాసం స్వీకరించడం క్రైస్తవుల మధ్య అంతోనితో ప్రారంభ మైంది. ఇది తర్వాత తర్వాత విస్తృత వ్యాప్తిలో కొచ్చింది.

కాన్‌స్టంటైన్ క్రైస్తవుడై నందున వీలైనంత వరకు అందరూ క్రైస్తవులు కావాలని నిబంధన చేశాడు. తరువాత థియోడోసియస్ చక్రవర్తి (376-395) క్రైస్తవ మతాన్ని రోమా సామ్రాజ్య మతంగా చేసి సామ్రాజ్యంలోని వారందరూ సంఘ సభ్యులు కావాలని శాసించాడు. ఇది సంఘానికి పెద్ద సమస్య అయ్యింది. రక్షణానుభవం లేకపోయినా సంఘ సభ్యులుగా చేరినందున సంఘమంతా రక్షణ లేని వారిచేత నింపబడి నామకార్థం ప్రారంభ మయ్యింది. అందరూ క్రైస్తవులు కావాలని శాసించి ఇతర దేవాలయాలు, విగ్రహాలు ఉండరాదని వాటిని పడగొట్టించడం ద్వారా రక్తపాతం సైనిక పద్ధతులు సంఘంలో ప్రవేశించాయి. సంఘం రోమా సామ్రాజ్యాన్ని స్వతంత్రించు కొన్నట్లు కన్పిస్తున్నా, రోమా రాజ్యం సంఘాన్ని ఆక్రమించి రాజ్య పద్ధతులను సంఘంలో నెలకొల్పింది. సంఘం రాజకీయ సంస్థగా మారింది. రాజు సంఘంలో అధికారిగా అయ్యాడు. అన్ని రకాల అన్యాచారాలు సంఘంలోకి ప్రవేశించాయి. సామాన్యమైన ఆరాధనా క్రమం అతి పెద్ద పద్ధతులు కలిగి అనేకాలైన అన్య క్రమాలతో నింపబడి దీర్ఘమైన ఆరాధనా క్రమంగా మారింది. సంఘ సేవకులు క్రీ.శ. 200 సం. నుండి అన్యయాజకులు పిలువబడే ప్రీస్ట్ (PRIEST) అనే పేరును బట్టి వీరు (ప్రీస్టు)లు అనబడ్డారు. లియో (440-641) ప్రీస్టులు వివాహం చేసుకోకూడదని శాశించాడు. క్రీ.శ. 476లో పడమటి రోమా సామ్రాజ్యం బార్బేరియనులు, గోత్‌లు మరియు హూణుల చేత పతనమైనప్పుడు వీరందరూ క్రైస్తవ మతాన్ని అవలంభించారు. కాని వీరి మార్పు సాధారణమైనందువల్ల సంఘం ఇంకా ఎక్కువ అన్యా చారాలతో నింపబడింది. 312-606 మధ్య ఉండిన సంఘాన్ని ప్రకటన గ్రంథంలో పెర్గెము సంఘంగా

చూడగలం. నాలుగవ శతాబ్దంలో బిషప్పులు ఐదుగురు ఉండిరి. 5 కేంద్రాలుగా విభజింపబడి ఉండేవి. 1. రోమ్ 2) కాన్స్టంటి నోపిల్ 3) అంతియొకయ 4) యెరూషలేము 5) అలెగ్జాండ్రియా.

వేదాంత పరంగా భిన్న అభిప్రాయాలు చెలరేగాయి. అందు 'త్రిత్వము' గూర్చి తప్పుడు బోధలు బయలు దేరి కలవర పరిచాయి. భిన్నాభిప్రాయాలను చక్క దిద్దే నిమిత్తం కాన్స్టంటైన్ చక్రవర్తి తనను సంఘానికి శిరస్సుగా ప్రకటించుకొన్నాడు.

మొదటిగా క్రీ.శ. 325 వ సం.లో ప్రపంచ సంఘ కౌన్సిల్ "నికయా" లో జరిగింది. ఆ సమావేశంలో 300ల మంది మతాధికారులతో భిన్నాభి ప్రాయాలు గల సమస్యల్ని చర్చించి తీర్మానాలు చేశారు. రోమా అధ్యక్షుని వలె అలెగ్జాండ్రియా లోను అంతియొకయలోను, యెరూషలేము లోను ఉన్న సంఘాధ్యక్షులు (BISHOPS) సర్వాధికారులని తీర్మానించిరి. క్రీ.శ. 395 వసం॥లో రోమా అధ్యక్షుడు "సిరియన్" తానే ప్రపంచ అధిపతి అని ప్రకటించుకొన్నాడు. కానీ రాజ్యం రెండుగా క్రీ.శ. 325 వ సం.లో విభజింప బడినందున పైన చెప్పబడిన 5 ప్రాంతాల సంఘాధ్యక్షులు తూర్పు పడమరలుగా రెండు గుంపులై పోయారు. తూర్పు వారు అంటే అంతియొకయ, యెరూషలేము, అలెగ్జాండ్రియా, కాన్స్టంటి నోపిల్ వారు కాన్స్టంటి నోపిల్ నాయకత్వాన్ని ఒప్పుకొన్నారు. పడమటివారుగా రోమా వారు మాత్రం మిగిలారు. లియో (440-461) తనను మొదటి పోప్‌గా ప్రకటించుకొన్నాడు. ఆ తరువాత "సింప్లిసియస్" (CIMPLICIUS) (468-485 వరకు) రోములో పోపుగా ఉండగా క్రీ.శ. 470 వ సం.లో బార్బేరియనుల ద్వారా ఓడిపోవటాన్ని బట్టి పడమటి రాజ్యం పతనమై పోప్ కేవలం మతాధికారిగా మాత్రం మిగిలిపోయాడు. బార్బేరియనులు చిన్న చిన్న రాజ్యాలుగా విడిపోయి మరో రీతిగా క్రైస్తవు లైనందున పడమర ప్రాంతానికి పోపు ముఖ్యుడయ్యాడు. క్రీ.శ. 590 వ సం.లో

గ్రెగరి-1 (590 - 604) తన మంచి తనాన్ని బట్టి ఇటలీ మొదలుకొని స్పెయిన్ వరకు, పై నున్న ఇంగ్లాండు ప్రాంతంపై మతాధికారాన్ని సంపాదించు కొన్నాడు. కాన్‌స్టాంటి నోపిల్ వారు ఈయనను "సార్వత్రిక బిషప్" గా ఒప్పుకొనక పోయినా అంతటి భారం కలిగి సేవ చేశాడు. గ్రెగరీని ఆ తరువాత వచ్చిన రోమా బిషప్‌లను బోనిఫేస్ III, 607 సం॥ నుండి సార్వత్రిక బిషప్‌లు అనగా పోప్స్ (POPES) గా పిలిచారు.

గ్రెగరి - 1 ను మొట్టమొదటి పోప్‌గా సంఘ చరిత్రలో మనం చూడగలం.

గ్రెగరి : సంఘ పవిత్రత కోసం విశ్రాంతి లేకుండా పోరాడాడు. మంచి ప్రవర్తన లేని మతాధికారులను తీసివేశాడు. డబ్బుతో మతాధికారి పదవిని కొనడాన్ని ఎదిరించాడు. వ్యక్తిగతంగా మంచివాడై పోపులందరిలో పవిత్రుడుగా పేదలకు సహాయం చేసేవాడుగా పేరు పొందాడు.

పోపులందరూ ఈ రీతిగా జీవించి ఉండిఉంటే పోపుల వ్యవస్థ సంఘ చరిత్రలో మరో రకంగా ఉండేది.

జస్టినియన్ చక్రవర్తి క్రీ.శ. 526వ సం.లో డియోనిసియస్ యక్సిజయస్ అనే సన్యాసిని క్రీస్తు శకపు కాలండర్ చేయమని కోరాడు. రోమా సామ్రాజ్యం పుట్టిన నాటి నుండి 753 సం. క్రీస్తు పుట్టాడని లెక్కించి కాలండర్ తయారు చేశాడు.

నిజానికి 749 యేండ్లకు క్రీస్తు పుట్టాడు. ఆ 4 సం. తప్పును బట్టి క్రీస్తు బి.సి. 4 నందు పుట్టినట్లు చూడగలం. బి.సి. 4 నుండి బి.సి 6 మధ్య యేసు క్రీస్తు పుట్టినట్లు వేదాంతులు తెల్పుతున్నారు.

# ఆది సంఘానికి అధికారులైన రోమా బిషప్పులు

| | | | |
|---|---|---|---|
| లినస్ | LINUS | క్రీ.శ. | 67-79 |
| క్లేటస్ | CLETUS | క్రీ.శ. | 79-91 |
| క్లెమెంటు | CLEMENT | క్రీ.శ. | 91-100 |
| ఇవారిస్టస్ | EVARISTUS | క్రీ.శ. | 100-109 |
| మొదటి అలెగ్జాండరు | ALEXANDER-1 | క్రీ.శ. | 109-119 |
| మొదటి సిక్టస్ | SIXTUS-1 | క్రీ.శ. | 119-128 |
| టెలిస్ఫోరస్ | TELESPHORUS | క్రీ.శ. | 128-139 |
| హైజీనస్ | HYGINUS | క్రీ.శ. | 139-142 |
| మొదటి పయస్ | PIUS-I | క్రీ.శ. | 142-154 |
| ఏనిసెటస్ | ANICETUS | క్రీ.శ. | 154-168 |
| సోటర్ | SOTER | క్రీ.శ. | 168-176 |
| ఎల్యూతెరస్ | ELUTHERUS | క్రీ.శ. | 177-190 |
| మొదటి విక్టర్ | VICTOR -1 | క్రీ.శ. | 190-202 |
| జెఫైరినస్ | ZEPHYRINUS | క్రీ.శ. | 202-218 |
| మొదటి కలిక్స్టస్ | CALIXTUS-I | క్రీ.శ. | 218-223 |
| మొదటి అర్బన్ | URBAN-1 | క్రీ.శ. | 223-230 |
| పాంటియానస్ | PONTIANUS | క్రీ.శ. | 230-235 |
| ఏంటిరస్ | ANTERUS | క్రీ.శ. | 235-236 |
| ఫేబియన్ | FABIAN | క్రీ.శ. | 236-250 |

| | | | |
|---|---|---|---|
| కొర్నేలియస్ | CORNELIUS | క్రీ.శ. | 252-252 |
| మొదటి లూసియస్ | LUCIUS-1 | క్రీ.శ. | 252-253 |
| మొదటి స్టీఫెన్ | STEPHEN-1 | క్రీ.శ. | 253-257 |
| రెండవ సిక్టస్ | SIXTUS-2 | క్రీ.శ. | 257-258 |
| డయోనీసియస్ | DIONYSIUS | క్రీ.శ. | 259-269 |
| మొదటి ఫేలిక్స్ | FELIX-1 | క్రీ.శ. | 269-274 |
| యూటికియానస్ | EUTYCHIANUS | క్రీ.శ. | 275-283 |
| కాయిస్ | CAIUS | క్రీ.శ. | 283-296 |
| మార్సెల్లినస్ | MARCELLINUS | క్రీ.శ. | 296-304 |
| మార్సెల్లిస్ | MARCELLUS | క్రీ.శ. | 308-309 |
| యూసేబియస్ | EUSEBIUS | క్రీ.శ. | 309-310 |
| మిల్టియాడెస్ | MILTIADES | క్రీ.శ. | 311-314 |
| మొదటి సిల్వెస్టర్ | SYLVESTER-1 | క్రీ.శ. | 314-335 |
| మార్కస్ | MARCUS | క్రీ.శ. | 336-337 |
| మొదటి జూలియస్ | JULIUS-1 | క్రీ.శ. | 337-352 |
| లిబేరియస్ | LIBERIUS | క్రీ.శ. | 352-366 |
| డమస్కస్ | DAMASCUS | క్రీ.శ. | 366-384 |
| సిరిసియస్ | SIRICIUS | క్రీ.శ. | 385-398 |
| అనస్టేసియస్ | ANASTASIUS | క్రీ.శ. | 398-402 |
| మొదటి ఇన్నోసెంట్, | INNOCENT-1 | క్రీ.శ. | 402-417 |
| జొసిమస్ | ZOSIMUS | క్రీ.శ. | 417-418 |
| మూడవ సిక్టస్ | SIXTUS-3 | క్రీ.శ. | 432-440 |

| | | | |
|---|---|---|---|
| లియో 1 | LEO-1 | క్రీ.శ. | 440-461 |
| హిలారస్ | HILARUS | క్రీ.శ. | 461-468 |
| సింప్లిసియస్ | SIMPLICIUS | క్రీ.శ. | 468-483 |
| ఫేలిక్సు 3 | FELIX-III | క్రీ.శ. | 483-492 |
| గెలాసియస్ | GELASIUS | క్రీ.శ. | 492-496 |
| మొదటి అనస్టాసియస్ | ANASTASIUS-I | క్రీ.శ. | 496-498 |
| సిమ్మాకస్ | SYMMACHUS | క్రీ.శ. | 498-514 |
| హోర్మిస్డస్ | HORMISDAS | క్రీ.శ. | 514-523 |
| జాన్ 1 | JOHN-I | క్రీ.శ. | 523-525 |
| ఫేలిక్సు 4 | FELIX-IV | క్రీ.శ. | 526-530 |
| బోనిఫేస్ 2 | BONIFACE-II | క్రీ.శ. | 530-532 |
| జాన్ 2 | JOHN-II | క్రీ.శ. | 532-535 |
| అగాపేటస్ 1 | AGAPETUS-II | క్రీ.శ. | 535-536 |
| సిల్వెరస్ | SILVERIUS | క్రీ.శ. | 536-540 |
| విజిలియస్ | VIGILIUS | క్రీ.శ. | 540-554 |
| పెలాగియస్ 1 | PELAGIUS-I | క్రీ.శ. | 555-560 |
| జాన్ 3 | JOHN-III | క్రీ.శ. | 560-573 |
| బెనడిక్ట్ 1 | BENEDICT-I | క్రీ.శ. | 574-578 |
| పెలాగియస్2 | PELAGIUS-II | క్రీ.శ. | 578-590 |
| గ్రెగరి 1 | GREGORY-I | క్రీ.శ. | 590-604 |
| సబీనియానస్ | SABINIANUS | క్రీ.శ. | 604-606 |
| బోనిఫేసు 3 | BONIFACE-III | క్రీ.శ. | 607. |

# మధ్యయుగ సంఘ చరిత్ర

6వ శతాబ్దం నుండి క్రీ.శ. 1500 సం॥ వరకు గల మధ్య కాలంలోని సంఘ చరిత్ర ఈ భాగం క్రిందికి వస్తుంది. ఈ భాగం ప్రకటన గ్రంథంలోని **తుయతైర సంఘ కాలం.** ఈ కాలంలో గ్రెగరీ - 1 పోప్‌గా పిలువబడినందునను బోనిఫేసు III సార్వత్రికంగా పోపుగా అంగీకరించబడినందున పోపుల కాలంగా పేర్కొంటారు. ఈ కాలంలోనే మహ్మద్ 570 వ సం.లో మక్కాలో జన్మించాడు. ఈయన మక్కా గవర్నర్‌గారి మనవడు.

తన యౌవన కాలంలో సిరియాకు వెళ్ళి క్రైస్తవులను యూదులను కలుసుకుని వారి మధ్య నున్న విగ్రహారాధనను చూసి దుఃఖించి మత పరమైన మార్పులు చేయగోరి క్రీ.శ. 610వ సం.లో తనను ఒక ప్రవక్తగా ప్రకటించు కొన్నాడు. కాని మక్కా వారు మహమ్మద్‌ను తృణీకరించి నందువల్ల 622వ సం.లో మదినాకు పారిపోయి సైన్యాన్ని సమకూర్చుకొని కత్తి ద్వారా తన విశ్వాస మార్గాన్ని ప్రకటింప నారంభించాడు. క్రీ.శ. 630వ సం.లో సైన్యంతో మక్కాలో ప్రవేశించి 360 విగ్రహాలను ధ్వంసం చేసి విగ్రహారాధనను సమూల నాశనం చేయ తలపెట్టాడు. 632 వసం.లో చనిపోయి మదీనాలో సమాధి చేయబడ్డాడు.

ఇతని అనుచరులు 'కాలీఫా' లనబడ్డారు. వీరు త్వరితగతిన ఒక దేశం తర్వాత మరో దేశాన్ని జయిస్తూ మహ్మదీయ దేశాలుగా మార్చారు. క్రీ.శ. 634 వ సం.లో సిరియాను 637లో యెరూషలేమును, 638లో ఐగుప్తును, 640లో పర్షియాను, 689లో దక్షిణాఫ్రికాను, 711లో స్పెయిన్‌ను అంటే క్రైస్తవ

కీలక ప్రాంతాలన్నింటిని మహమ్మదీయ దేశాలుగా మార్చి వేశారు. ఈ కాలంలో క్రైస్తవులు హత సాక్షుల విగ్రహాలను మరియు పరిశుద్ధుల విగ్రహాలను పూజించడం చూచిన మహమ్మద్ దీనికి వ్యతిరేకంగా మహమ్మదీయ మతాన్ని స్థాపించాడు.

మహమ్మదీయ మతం యితరులను ద్వేషిస్తూ, కత్తి ద్వారా ప్రారంభింపబడి, స్త్రీలను దిగువ స్థాయికి నెట్టి వేసింది. మహమ్మద్ తాను చివరి ప్రవక్త అని చెప్పుకున్నాడు. అబ్రహాము, యాకోబు, మోషేల వలె "యేసుక్రీస్తు" కూడా తన జీవిత కాలానికి చెందిన ప్రవక్త అని, వారి బోధలు ఆనాటికి సరిపోవునని బోధించాడు. మహమ్మద్ చివరి ప్రవక్త అయినందున తన బోధలు కాలాంతం వరకు ఉంటాయని తెలిపాడు. ఈ విధంగా బహు త్వరితగతిలో వ్యాపించిన ఈ మతం, టూరుల యుద్ధంలో అంటే క్రీ.శ. 732లో ఫ్రాన్స్ రాజు "ఛార్లెస్ మాగ్నా" కు మహమ్మదీయ సైన్యానికి జరిగిన యుద్ధంలో మహమ్మదీయులు అణచ పెట్టబడినారు. దానితో ఐరోపా ఖండమంతటా వ్యాపించి ఉన్న క్రైస్తవం ఏమాత్రం తుడచి పెట్టబడకుండా కాపాడ బడింది. ఈ యుద్ధం జరగని పక్షంలో ఐరోపా ఖండమంతటా మహమ్మదీయ మతం వ్యాపించి ఉండేది. క్రైస్తవం రక్షించు నిమిత్తం ఛార్లెస్ తండ్రి పెఫ్లిన్ 732 సం॥లో ఇటలీని జయించి అప్పుడున్న పోప్ "స్టీవెన్" కు అప్పగించి పోపును రాజుగా చేశాడు. చుట్టు ఉన్న దేశాలు మహ్మాదీయ దేశాలైనందున వారి ముఖ్య పట్టణాన్ని క్రీ.శ. 661 సం॥లో దమస్కుకు తర్వాత 750 సం॥లో బాగ్దాద్‌కు మార్చివేశారు. ఈ విధంగా అరేబియా వారు (మహమ్మదీయులు) పై చేయి కలిగి ఆధిక్యత పొందారు. క్రీ.శ. 1000 సం. కాలంలో అరేబియా వారు ఏదోమును జయించి ఆ ప్రజల్ని మహమ్మదీయులు గా మార్చి వేశారు.

క్రీ.శ. 1058లో టర్కులు అరబ్బుల్ని జయించారు. అప్పటినుండి ఇప్పటి దాక ఆధిపత్యం వారిదే. టర్కీవారి క్రూరమైన ప్రవర్తన చవి చూచిన పాలస్తీనా క్రైస్తవులు తిరగబడి క్రూసేడులనే పేరుతో యుద్ధం చేశారు.

| | |
|---|---|
| మొదటి క్రూసేడు | క్రీ.శ. 1095-1099 : క్రైస్తవులు యెరూషలేమును స్వాధీనం చేసుకున్నారు. |
| రెండవ క్రూసేడు : | క్రీ.శ. 1147-1149 : యెరూషలేము ఓటమి నిలిపి వేయబడింది. |
| మూడవ క్రూసేడు : | క్రీ.శ. 1159-1191 సైన్యం యెరూషలేమును చేరలేక పోయిరి. |
| నాలుగవ క్రూసేడు : | క్రీ.శ.1201-1204 కాన్స్టంటి నోపిల్‌ను ఆక్రమించిరి. |
| ఐదవ క్రూసేడు : | క్రీ.శ. 1220-1229 జయించినప్పటికీ యెరూషలేమును వదులుకున్నారు. |
| ఆరవ క్రూసేడు : | క్రీ.శ. 1248-1254 పరాజయం పొందారు. |
| ఏడవ క్రూసేడు : | క్రీ.శ. 1270 - 1272 యుద్ధం సమాప్తం కాలేదు. |

క్రూసేడుల ఫలితం టర్కీ బారి నుండి ఐరోపా రక్షింపబడింది. 1453లో కాన్స్టంటి నోపిల్ టర్కీ చేతులలో ఓడిపోవడం వల్ల తూర్పు రోమా సామ్రాజ్యం పతనమైంది. ఐరోపాలో మళ్ళీ మహమ్మదీయుల వశం కాకుండునట్లు క్రీ.శ. 1683లో టర్కీ "వియన్నా యుద్ధంలో" "జాన్ సోబిస్కి" రాజు చేతిలో పరాజయం పొందింది.

మంగోళులు అనబడే మహమ్మదీయులు క్రీ.శ. 1206-1227ల మధ్య ఆసియా లోని 50 వేల పట్టణాలని కాల్చి వేశారు. 50 లక్షల మందిని, ఒక్క చిన్న ఆసియాలోనే 6 లక్షల 30 వేల క్రైస్తవుల్ని సంహరించారు. ప్రతి పట్టణ ముఖ ద్వారంలో హతుల తలల్ని దండలుగా వ్రేలాడదీశారు. ఈ విధంగా వ్యాపించిన మహమ్మదీయులు ప్రస్తుత జనాభాలో 20% (94 కోట్లు) ఉన్నారు. అందులో 75% (78కోట్లు) మహమ్మదీయులు 41 మహమ్మదీయ దేశాలలో నివసిస్తున్నారు. మిగిలిన 22%లో 10 కోట్లు ఇండియాలోను 5 కోట్లు రష్యాలోను, 2 కోట్లు చైనాలోను మిగిలిన 5 కోట్లు ఆయా దేశాలలో ఉన్నారు.

మహమ్మద్ ప్రవక్త మాటలు, "ఖురాన్" తుది నిర్ణయం. అందులోని చట్టాన్ని అనుసరించడం వల్ల రక్షణ లభిస్తుందని ముస్లిం భావన. యేసు క్రీస్తు స్థానములో మహ్మద్ గారిదే దేవుని యొక్క అంతిమ స్వరం అని చెప్పడం ఇస్లాం ప్రజల ఉద్దేశ్యం. సర్వ ప్రపంచాన్ని దేవుని దగ్గరకు తేవాలన్నది మహ్మదీయ మతవిధానంలోని ముఖ్య ఉద్దేశ్యం. ప్రపంచంలో అయితే ఏమి ఇండియాలో అయితే ఏమి మహమ్మదీయుల జనసంఖ్య నానాటికీ పెరుగుతోంది.

మహమ్మదీయ దేశంలో క్రైస్తవులు రెండవ తరగతి పౌరులుగా చూడబడినారు. తమ విశ్వాస మార్గాన్ని ప్రకటించుకోవడం నిషేధించబడింది. ప్రభుత్వ అనుమతి లేకుండా సంఘం కోసం కొత్త భవనాల నిర్మాణం, ఉన్న భవనాల మరమ్మత్తులు నిషేధించబడ్డాయి. క్రైస్తవులకు ప్రభుత్వ కార్యాలయాలలో ఉన్నత పదవులు మృగ్యమయ్యాయి. ఛార్లెస్ తండ్రి గారైన ఫ్రాన్సు రాజు 732లో ఇటలీని జయించి పోపును రాజుగా చేశాడు. క్రీ.శ. 604 నుండి పోపులకు సార్వత్రిక అధికారం ఉన్నప్పటికీ మహమ్మదీయులు సిరియా, యెరూషలేము, ఆఫ్రికాను జయించినందున క్రైస్తవుల సంఖ్య తగ్గింది.

క్రీ.శ. 800 సం.లో ఫ్రాన్స్ రాజగు ఛార్లి మాగ్నాకు పోపు లియో III రోమా చక్రవర్తిగా బిరుదు నిచ్చి రోము, ఫ్రాన్సును కలిపి పరిశుద్ధ రోమా సామ్రాజ్యంగా పేరు పెట్టాడు. ఈ విధంగా ఫ్రాన్సు రాజు పోపును రాజుగా చేయగా పోప్‌గారు ఛార్లి మాగ్నాను రోమా చక్రవర్తిగా చేసి ఒకరికొకరు గౌరవాన్ని ప్రకటించుకొన్నారు. ఇది ఒక విధంగా పునరుద్ధరించబడిన పడమటి రోమా రాజ్యం. కైసరు బిరుదుతో పురాతనమైన రాజ్యంగా పేరు పొందింది. 1806వ సం. వరకు పరిశుద్ధ రోమా సామ్రాజ్యంగా కొనసాగింది. అయితే ఈ కాలంలో రాజుల మధ్య పోపుల మధ్య అధికారానికై పోరాటం అనివార్యమైంది.

774 వ సం॥లో ఛార్లెస్ రాజు పోపును రాజుగా స్థిరపరిచాడు. పోప్ నికోలస్ 858లో కిరీటధారి అయ్యాడు. రాజ్య కాంక్షకు లోనై పోపులు మత సంబంధమైన ఆసక్తి కోల్పోయినారు. మధ్య యుగ సంఘాన్ని చీకటి సమయం లేదా చీకటి యుగంగా చేశారు.

రాజ్య సర్వాధికార కాంక్ష తప్పుడైన నికోలస్ పోప్ (858-861) మొదటి కిరీటం ధరించి తూర్పు సంఘ విషయంలో జోక్యం చేసుకున్నాడు. కాన్‌స్టాంటి నోపిల్ తండ్రి పోతియస్‌ను వెలివేయగా పోతియస్ నికోలస్, పోప్‌ను వెలివేశాడు. క్రీ.శ. 869లో సంఘం రెండుగా చీలింది. ఇంత వరకు జరుగుతున్న సంఘం కౌన్సిల్ కూడా వేరు వేరుగా జరగడం ప్రారంభమైంది. చీలిన సంఘం గ్రీకు కాథలిక్కులుగా గుర్తింపబడిరి. వీరు రష్యా, ఐరోపాలోని దక్షిణ తూర్పు ప్రాంతాలలో ఉన్నారు. వీరు ప్రీస్టుల పద్ధతులు పాటించరు. వీరికి పోపులు లేరు.

ఎ) మధ్యయుగం (600-1500) చీకటి యుగంగా పిలవబడింది. అందులో 858 నుండి 1073 వరకు సుమారు 200 సం॥ కాలం అతి చీకటి లేదా చీకటి కాల అర్ధరాత్రి సమయం.

అతి చీకటి కాల సంగతులు చూద్దాం. పాస్కల్ -1 పోపుగారు (817-824) మరియు జాన్‌పోపుగారు (872-882) పాప పరిహార పత్రాలమ్మడం ప్రారంభించారు. చనిపోయిన వారి ఆత్మలు పర్గెటరీ అనే స్థలంలో ఉంటాయని పాప పరిహార పత్రాలను పోపుల దగ్గర్నుంచి డబ్బు ఇచ్చి కొంటే చని పోయిన వారి ఆత్మలు అంచెలంచెలుగా పరలోకానికి చేరుతాయని పోపులు నమ్మించారు. కొనని పక్షంలో శిక్ష హెచ్చించి నరకానికి పంపే అధికారం పోపులకు కలదని ప్రజలను భయపెట్టి పాప పరిహార పత్రాలను అమ్మడం ప్రారంభించారు. పోప్ సెర్గిస్ - 3 (904-911) గారి భార్య మనోజయా ఆమె కుటుంబీకులు అతి చెడ్డవారు. సెర్గిస్ పోప్‌గారు మరణించిన తర్వాత అతని భార్య మరియు అతని తల్లి చెల్లెండ్రు తమ కిష్టమైన అనాస్టాషియన్‌ను (911-913) వరకు పోప్‌గా చేసి, ఆపై ఆయనను చంపి తమ కుమారులను అక్రమంగా పోపులను చేశారు.

జాన్ -12 (955-963) మనోజయా మనవడు అన్ని రకాల చెడు కార్యాలకి అలవాటు పడ్డాడు. తన తండ్రి ఉంచుకున్న స్త్రీతో వ్యభిచరిస్తూ చివరికి తాను వ్యభిచరించిన స్త్రీ భర్త చేతిలో చంపబడ్డాడు. ఈ కాలం 904-963 మధ్య కాలాన్ని "వేశ్యల పాలన" అన్నారు.

బి) 963-1047ల మధ్య కాలాన్ని పోపుల ఆధ్యాత్మిక పతన కాలంగా చెప్పవచ్చు. పోప్ పదవిని డబ్బుతో కొనడం, పదవికై హత్యలు చేయించడం ఈ కాలంలో సర్వసాధారణమైంది అతి చెడ్డవారుగా ఈ కాలంలో పోపులు గుర్తించబడ్డారు.

ముందు జరిగిన పరిణామాల రీత్యా మార్పుకై ప్రజలాశించడం మొదలు పెట్టారు.

హిల్డా బ్రాండ్ (HILDE BRAND) 1073-1085 పోప్‌గా వచ్చాడు. ఇతడు అనేక మార్పులు తెచ్చాడు. 1073-1294 వరకు గల కాలాన్ని "పోపుల స్వర్ణయుగం"గా గుర్తించారు.

ఈ కాలంలో తమ అధికారం కాపాడుకోడానికి పోపులు జర్మనీ రాజులతో యుద్ధాలు చేశారు. ఇన్నోసెంట్-3 (1198-1216) పోపులు క్రీస్తు స్థానమందున్న వారని, దేవునికి ప్రతిరూపంగా భూలోకంలో దేవుని స్థానంలో ఉన్న వారని (వికార్ ఆఫ్ క్రైస్ట్ వికార్ ఆఫ్‌గాడ్) ప్రకటించుకొన్నారు. ప్రపంచ సంఘాలపై సర్వాధికారాలు కలిగి రాజులను నియమించడం పదవీభ్రష్టులను చేయడం అంతేకాక భూమి మీద, పరలోకంలో నరకంలో అన్ని పనులు పోపు ఆజ్ఞాను సారం జరుగుతాయని ప్రకటించుకొన్నారు. రాజ్యాలన్నింటిని సంఘాధికారం క్రిందికి తెచ్చారు. జర్మనీ, ఫ్రాన్స్, ఇంగ్లాండ్, ఐరోపా రాజులందరూ పోపు చిత్తానికి విధేయులైనారు. చరిత్రలో ఏకాలంలోనూ ఇంతటి అధికారాలు పోపులకు లేవు. అందువల్ల ఈకాలాన్ని పోపుల స్వర్ణయుగంగా పరిగణించారు. పోపులు శాసించిన మరికొన్ని శాసనాలు.

1. ఒక వ్యక్తిని పరలోకానికి చేర్చు అధికారం పోపుకు కలదు.

2. చనిపోయిన వారి ఆత్మలు పర్‌గెటరీలో ఉంటాయి. ఆ ఆత్మలు పోప్ ఆజ్ఞానుసారం పరలోకానికిగాని, పాతాళ లోకానికి గాని వెళ్తుంటాయి. ఎవడూ తమ స్వభాషలో బైబిలు చదవరాదు. మత భేదం కనపరిచిన వారిని చిత్రహింసల పాలు చేసి వారి ఆస్తి సంఘానికి, రాజ్యానికిఅప్పగించడం.

ఈవిధంగా వేలకొద్ది సంస్కర్తలను నిర్దాక్షణ్యంగా చంపారు. జర్మనీ వారిని జయించి 1300సం. కాలం వరకు తమ స్వాధీనంలో ఉంచుకున్నారు. ఫ్రెంచి గురువులపై బోనిఫేస్-8 పన్నులను హెచ్చించటం చూచి సహించలేక ఫ్రెంచి రాజైన "ఫిలిప్" పోపుపై తిరగబడి పోరాడినాడు. పోపులను రాజులకు

లోనగునట్లుగా చేసి వారి నివాసమును 1303-1304 లో రోమునుండి అవిగ్నన్ అనే ప్రాంతానికి మార్చిరి. పోపుగారు ఫ్రెంచి అధికారులకిందికి వచ్చాడు. 70 సం॥ కాలం అంటే 1375 వ సం॥ వరకు ఫ్రాన్స్ దక్షిణ ప్రాంతంలో పోపులు నివసించిన కాలాన్ని చరిత్రలో "పోపుల బబులోను చెర" అన్నారు.

పోపుల పదవుల్ని డబ్బుకు అమ్మడం, డబ్బు కోసం కొత్త పదవులను సృష్టించడం, వ్యభిచరించడం, ఉపపత్నులను ఏర్పాటు చేసుకోవడం - ఈ కాలంలో సాధారణమైంది. గురువులను కూడా ఉపపత్నులను ఏర్పాటు చేసుకోమని పోపుల బలవంతం చేయడం ఆశ్చర్యకర విషయం. ఈ కారణాల రీత్యా, ఆనాడు పోపుల స్థాన విలువ తగ్గింది. 1376లో రోముకు వెళ్ళి అక్కడ పోపు నివసించాడు. 1377 నుండి 1417 వరకు 40 సం. కాలం రోములో పోపు పాలన - ఫ్రాన్స్ దక్షిణ ప్రాంతంలోని అవిగ్నన్‌లో మరో పోపు పాలన పోటీగా ఉంటూ ఒకరి నొకరు శపించుకోవడం, ఎవరికి వారే వికార్ ఆఫ్‌క్రైస్ట్‌లుగా ప్రకటించుకోవడం కన్పిస్తుంది. (1410-1503) వరకు పోపులు అతి చెడు ప్రవర్తన గల వారై ఉన్నారు. వ్యభిచరించడం, పదవులను డబ్బుకు అమ్మడం, కొత్త పదవులను డబ్బుకోసం సృష్టించి అమ్మడం, చివరికి "నన్స్" ను కూడా చెరిచిన వారుగా కన్పిస్తారు.

# నవీనయుగ సంఘ చరిత్ర

## (మార్టిన్ లూథర్ దినాల నుండి)

మార్టిన్ లూథర్ ఉన్న రోజుల్లో జూలియస్-2 (1503-1515) పోప్‌గారున్నారు. ఈ పోప్‌గారు అతి ధనికులు. డబ్బుతో పదవిని కొని అధికారానికై యుద్ధం చేస్తుండేవారు. సైన్యాన్ని కలిగి డబ్బుకోసం అనేక అక్రమ కార్యాలకి పాల్పడు తుండేవారు. మార్టిన్ లూథర్ రోమును దర్శించి తాను చూచిన వాటిని గూర్చి బాధపడ్డాడు. మతోద్ధరణ అవసరమని భావించాడు. మార్టిన్ లూథర్ కంటే ముందున్న మతోద్ధారకులను ముందుగా మనం గమనిద్దాం.

1. ఆల్బిగినీస్ (1167) : దక్షిణ ఫ్రాన్స్, ఉత్తర స్పెయిన్, ఉత్తర ఇటలీ గురువుల, పోపుల పాప కృత్యాల్ని పరిశుద్ధులు, హతసాక్షులు మరియు విగ్రహాన్ని పూజించడం ఆల్బిగినీస్‌లు ఖండించారు. మత గురువులు ప్రత్యేకతని తృణీకరించారు. సంఘ స్థితిని విమర్శించి రోమా సంఘ శాసనాలు తప్పని శాసించారు. పరిశుద్ధ గ్రంథ లేఖనాలను ఎత్తిచూపి తమ్ము‌ను తాము త్యజించుకొని పవిత్ర జీవితంపై ఆశపడ్డారు. 1167 నుండి 1208 వరకు దక్షిణ ఫ్రాన్స్‌లోని ఉత్తర ఇటలీలోని అనేకులను బలపరిచారు. 1208 వసం.లో ఇన్నోసెంట్ పోపుగారు యుద్ధం చేసి పట్టణాన్ని రక్తమయంగా మార్చాడు. చిన్న, పెద్ద స్త్రీ పురుష తేడా లేకుండా అందరినీ చంపి ఉద్యమాన్ని పేరుతో సహా 1229 వరకు సమూలంగా నాశనం చేశాడు.

2. వాల్డనేస్ : వాల్డో సింహాల వ్యాపారి, ధనికుడు, 1176లో దక్షిణ ఫ్రాన్సులో తన ఆస్తిని పేదలకు పంచాడు. బోధన చేస్తూ గురవులకు కలిగిన హెచ్చు స్థానాల్ని విమర్శించి "మాస్" అని పిలవబడు పూజల్ని నిరాకరించాడు. పరిశుద్ధ గ్రంథం మన విశ్వాసానికి ఆధారమని తీర్మానించాడు. ప్రజలను బైబిలు చదవమని ప్రోత్సహించాడు. ఉద్యమాన్ని అణచివేసినప్పటికీ ఇటలీలో ఇప్పటికీ ప్రొటెస్టెంట్ల సంఖ్యా బలం అధికంగానే ఉంది.

3. జాన్ విక్లిఫ్ : 1324-1384 ఇంగ్లాండులోని ఆక్స్‌ఫర్డ్ లో ఉపాధ్యాయుడు పరిశుద్ధ గ్రంథాలలో దైవ సత్యాన్ని పరిశీలించి పోపుల తప్పుడు సిద్ధాంతాల్ని ఖండించాడు. మతోద్ధారకులు ఈయనను వేకువ చుక్కగా భావించారు. క్యాథలిక్కులు ఈయనను అడ్డుకొన్నప్పటికీ ప్రజలు ఇతని పక్షం వహించారు. అందువల్ల క్యాథలిక్కులు ఏమి చేయలేకపోయారు. పోపుల వాక్యానుసారం ప్రవర్తించాల్సిన పనిలేదని తెలిపాడు. క్రైస్తవ సన్యాసులు అక్కరలేదన్నాడు. రొట్టె - రసం ప్రభువు శరీరం - రక్తంగా మార్చబడదని, గురువులకు పాపాలు క్షమించు అధికారం లేదని స్పష్టం చేశాడు. వారితో పాపాలు ఒప్పుకోవాల్సిన అవసరం లేదని ప్రకటించాడు. ప్రజలందరికీ బైబిలు చదివే అధికారం కలదని చెప్పి తానే బైబిలును ఇంగ్లీషులోకి తర్జుమా చేశాడు.

ఈయనను అనుసరించే వారిని "లోలార్డ్స్" అంటారు.

4. జాన్‌హస్ : (1369-1415) 1369లో బొహిమియా దేశంలో పుట్టాడు. విక్లిప్ గారి వద్ద సంగతులు నేర్చుకొన్నాడు. విక్లిఫ్ గారి రచనలు

బొహిమియా అంతటా వ్యాపించాయి. ఈయన భయం లేని బోధకుడు. సంఘంలోని లంచాలను, పాప పరిహార పత్రాలు అమ్మే విధానాన్ని ఎండగట్టినవాడు.

చనిపోయిన వారి ఆత్మలు పర్గేట్రిలో ఉంటాయి, అనే నమ్మకాల్ని కూల ద్రోశాడు. పరిశుద్ధుల హతసాక్షుల పూజలు తప్పని తెలిపాడు. ఆరాధన స్వభాషలో జరగాలని బోధించాడు. అర్థం కాని ఇతర భాషల్లో ఆరాధన తప్పని ఖండించాడు. 1415లో జూలై 6న క్యాథలిక్కులచే సజీవ దహనం చేయబడ్డాడు. పోప్‌గారి ఆజ్ఞలవల్ల చంపబడుతున్నప్పటికీ కంఠస్వరం ఆగిపోయే వరకు రక్షణానందంలో ఆనందగానం చేశాడు.

5. విలియంటిండేల్ : (1494-1536) ఇంగ్లాండులో పుట్టాడు. రోమన్ వారి తప్పుడు బోధనల్ని ఖండించి హతసాక్షి అయ్యాడు.

6. సావన రోల : 1452-1498 ఇటలీలోని హెబ్రీ భాషా ప్రవక్త వలె అగుపిస్తాడు. రోము వారి తప్పుడు బోధనల్ని ఖండించగా అనేకులు ఇతని పట్ల ఆకర్షితులైరి. పోప్ అలెగ్జాండర్ - 6 ఈ నీతి మంతుని నోరు మూయింపవలెనని భావించి చివరికి డబ్బు, పదవి ఆశ చూపి విఫలమయ్యాడు. "ఫ్లారెన్స్" అనే పట్టణంలో ఉరి తీయబడి దహనం చేయబడ్డాడు.

7. యిరాస్మస్,: 1466-1536 సం.లో గొప్ప వేదాంతి ఇతడు మతంలోని తప్పుడు సిద్ధాంతాల చెరనుండి ప్రజల్ని రక్షించాలని భావించి అందరి మనసులను లేఖనాల వైపు మరల్చాడు.

8. అనాబాప్టిస్టులు : పైన చెప్పబడిన మతోద్ధారకుల కాలంలోని ఐరోపా దేశాలలో ఆయా పేర్ల క్రింద రోము వారి పద్ధతులకు వ్యతిరేకంగా చిన్న పిల్లలకు బాప్తిస్మం ఇవ్వకూడదని తెల్పారు. ఇవ్వడాన్ని తృణీకరించారు. లేఖనాలను చదివి వాటి ప్రకారం జీవించాలని బోధించారు. రాజ్యం, మతం కలసి ఉండ కూడదని చెప్పారు. చిన్నప్పుడు పొందిన అంటే బాల్య జీవితంలో పొందిన బాప్తిస్మం సరికాదని మారు మనస్సు పొంది మరల బాప్తిస్మం తీసుకోవాలని బోధించారు.

ఈ విధంగా బోధించడం వల్ల మరలా బాప్తిస్మం అనే అర్థమిచ్చే రీతిలో ఆనాబాప్టిస్టులుగా పిలవబడ్డారు.

9. మార్టిన్ లూథర్ : 1483 - 1546 క్రీస్తు, పౌలు తర్వాత స్థానం మార్టిన్ లూథర్‌కు ఇవ్వవచ్చు. అన్ని యుగాలలో గొప్ప వ్యక్తిగా ఎంచదగినవాడు. ప్రపంచంలోని క్రైస్తవ చరిత్రని చీకటిలోంచి వెలుగులోకి దాస్యం నుంచి స్వతంత్రతలోకి నడిపిన వాడు.

జర్మనీలోని ఇస్లాబిన్ అనే పట్టణంలో 1483వ సం.లో జన్మించాడు. ఇతని తల్లి దండ్రులు మిక్కిలి పేదవారు. 1501లో ఎఫర్ట్ యూనివర్సిటిలో న్యాయశాస్త్ర అధ్యయన నిమిత్తం చేరాడు.

చురుకైన విద్యార్థిగా వాక్చాతుర్యం గల వ్యక్తిగా, అందరితో కలుపుగోలుగా ఉండేవాడు. కొద్ది కాలంలోనే డిగ్రీ పుచ్చుకొని 1505లో గురువుగా తర్ఫీదు పొందాడు. నిష్ఠా తత్పరుడై మాదిరి కరమైన క్రైస్తవ సన్యాసి (మాంక్)గా అన్ని రకాల ఉపవాసాలకి శరీర ధర్మ నిష్టలకి, కర్మకాండలకి అభ్యాసం చేసి అలవాటు పడ్డాడు. 25 సం.ల వయస్సులోనే కొత్త వాటిని కనిపెట్టాడు. తాను

గురువు కావడం వల్ల లేఖనాలను బాగా అధ్యయనం చేశాడు. ఆలయ మెట్లపైన మోకాళ్ళతో ఎక్కడం, దిగడం లాంటి పనులు పలుమార్లు చేశాడు. 1508లో రోమా పత్రికలోని 1:17 అంటే నీతిమంతుడు విశ్వాస మూలంలో జీవించును అనే మాటను బట్టి క్రీస్తులో విశ్వాసం ఉంచి, విశ్వాసం ద్వారానే నీతిమంతుడిగా తీర్చబడి ఆనందం, పాపక్షమాపణ, నిశ్చయత పొందాడు.

కర్మకాండల ద్వారాగాని, పూజల ద్వారాగాని ఆత్మ రక్షణ పాపక్షమాపణ కలగదని తెలుసుకొన్నాడు. తన సంపూర్ణమైన జీవితం మార్చబడి ప్రపంచంలోని క్రైస్తవ చరిత్రను మార్చగలిగాడు. 1508 నుండి విశ్వవిద్యాలయ అధ్యాపకుడిగా పనిచేశాడు. 1511లో రోము కెళ్ళి అక్కడి లంచగొండి తనాన్ని, పోపులలోని తప్పుడు పద్ధతుల్ని పోపులలోని పాపాలని బహిర్గతం చేశాడు. లూథర్ తిరిగి వచ్చి తన బోధనల ద్వారా జర్మనీలో అనేకుల్ని ప్రభావితం చేశాడు. దాని వల్ల అనేకులు విశ్వాస మార్గం అవలంభించ సాగిరి.

పాప పరిహార పత్రాలు కొనడం వల్ల పాపాల శిక్ష తగ్గించడానికి లేదా పూర్తిగా రూపు మాపటానికి పోపులకు అధికారం కలదని ప్రజలు నమ్మారు. ప్రజలు డబ్బిచ్చి పాప పరిహార పత్రాలు కొనడం వల్ల పోపుల రాబడి పెరిగింది. ఈ పద్ధతి తప్పని ఆత్మలు పర్గేట్రీ అనే స్థలంలో ఉండవని మార్టిన్ లూథర్ తెలుసుకొన్నాడు.

1517లో జాన్ టెట్జెల్ పోప్ ద్వారా సంతకం చేయబడిన పాప పరిహార పత్రాలను తమకొరకు తమ బంధువుల కోసం కొనమని, ప్రకటిస్తూ జర్మనీకి వచ్చాడు. పాపాలు ఒప్పుకొనకపోయినా పర్వాలేదు. పాప పరిహార పత్రాలను

కొనడం ద్వారా కొనిన క్షణంలోనే ఫర్గెట్రీలో ఉన్న ఆత్మలు పరలోకం చేరుతాయని పోపులు బోధించారు. దీనితో బాగా బాధపడ్డ మార్టిన్ లూథర్ పోపుగారి 95 తప్పులను ఖండిస్తూ ఉత్తరాన్ని తయారు చేసి ఆ సంవత్సరమే అక్టోబరు 30 వ తేదీన గుడి వాకిళ్ళకి అంటించాడు.

1520 సం॥లో ఈ చిన్న విషయం అతి పెద్ద విషయంగా దేశమంతటా వ్యాపించింది. ఈ విషయంలో మార్టిన్ లూథర్ పేరు విస్తృతంగా మార్మోగిపోయింది. పోప్‌గారు దీనిపై ఆగ్రహించారు. 60 దినాలలోపల తన తప్పుల్ని ఒప్పుకోక పోయినట్లయితే దేవదూషణకు గురియై తగిన శిక్ష విధించబడునని చెప్పి మార్టిన్ లూథర్‌ను వెలివేశారు.

10 డిసెంబర్ 1520 పోప్‌నుండి మార్టిన్ లూథర్‌కు ఆగ్రహ పత్రం జారి అయింది. దానిని లూథర్ బహిరంగంగా కాల్చివేశాడు. ఆ దినం క్రైస్తవ చరిత్రలో "నూత్నయుగం" 1521లో పరిశుద్ధ రోమా సామ్రాజ్యపు చక్రవర్తి అంటే స్పెయిన్ జర్మనీ, నెదర్‌ల్యాండ్స్, ఆస్ట్రియాల రాజు ఛార్లెస్, మార్టిన్ లూథర్‌ను విచారించే నిమిత్తం తన కొలువుకు పిలిపించాడు. తప్పును ఒప్పుకోమని మార్టిన్ లూథర్‌ను ఆదేశించాడు.

జవాబుగా లూథర్ - బైబిలునుండి నిరూపించినట్లయితే ఒప్పుకుంటానని అన్నాడు. అంతట ఆ దేశపు యువరాజులు లూథర్‌ను సభనుండి బయటికి పంపి కాపాడారు.

మిలాంగ్‌టన్, మరి కొందరు మతోద్ధారకులు మార్టిన్ లూథర్ బోదనలకు ఆ కాలంలో ప్రభావితులైనారు. అతని బోధనలనుసరించి నడిచిన వారిని క్యాథలిక్కులు ప్రొటెస్టెంటులని పేరు పెట్టారు. అప్పటి నుండి ప్రొటెస్టెంటుల

సంఖ్య బాగా పెరిగింది. 1546లో మార్టిన్ లూథర్ హతసాక్షి అయ్యాడు. అయితే అప్పటికే అనేక మంది మతోద్ధారకులు చేసిన బోధనలు ప్రపంచ మంతటా ప్రాకినాయి. ప్రొటెస్టెంట్ల సంఘాలు అనేక గ్రూపులుగా చీలి ప్రపంచమంతటా వ్యాపించాయి. ఈ పనిని ఎవరు ఆపలేకపోయిరి. క్రీ.శ. 1520 నుండి 1750 వరకు గల ఈ మతోద్ధరణ కాలాన్ని ప్రకటన గ్రంథంలో **సార్దిస్ సంఘ కాలంగా** చూడవచ్చు.

స్విట్జర్లాండ్, ఫ్రాన్స్, నెదర్‌ల్యాండ్స్, స్కాండినేవియాలో అనేకులు పోపుల ద్వారా వెలివేయబడ్డారు. అయితే ప్రొటెస్టెంట్లు బాగా వ్యాపించటాన్ని ఎవరూ ఆపలేక పోయారు. పోపులకు దేశ ప్రజలకు అనేక యుద్ధాలు జరిగినప్పటికీ ప్రొటెస్టెంట్లని ఎవరూ ఆపలేకపోయారు. ఉపశాఖలుగా ఎదిగి, ప్రపంచంలో నేటికీ అనేక శాఖలుగా స్థిరపడ్డాయి. ప్రొటెస్టెంటులు, రక్షణ బాప్టిస్టులు, అమెరికన్ బాప్టిస్టులు, కెనడియన్ బాప్టిస్టులు, స్వేచ్ఛాపరులైన బాప్టిస్టులు, ఇటువంటి శాఖలు అనేకములు కలవు. మెథడిస్టులు అనేక శాఖలుగా ఉన్నారు. లూథరన్‌లు - మెస్సౌని సినాడ్ లూథరన్‌లు, అమెరికన్ లూథరన్‌లు, అగస్తానా, లూథరన్‌లు, విస్కాన్ సింగ్ సినాన్ లూథరన్‌లు మొదలైనవి అనేక శాఖలు లూథరన్ నందు కలవు. ప్రేస్బిటేరియనులు - దక్షిణ ప్రేస్బిటేరియనులు ఐక్య ప్రెస్బిటేరియనులు తూర్పు ఇండియా ఆర్థోడాక్స్ క్రీస్తు శిష్యులు క్రీస్తు ఐక్య సంఘం, క్రీస్తు సంఘాలు, మార్మోనులు సౌవార్తిక సంఘములు, సహోదరుల సంఘములు, (BROTHERN ASSEMBLIES) రేఫార్మడ్ చర్చిలు, అసెంబ్లీస్ ఆఫ్‌గాడ్ CHURCHES OF GOD CHURCHES OF GOD IN CHRIST, JE HOVAH WITNESS. CHURCHES OF NAJARETH SALVATION ARMY.... సహోదర ప్రేమ ద్వారా విస్తరించుట ద్వారా విశ్వాస మార్గం బాగా

విస్తరించింది. ఇండియాలో అనేక స్థానిక పేర్లతో సంఘాలు వెలువడ్డాయి. ఈ సంఘ కాలం 1750 నుండి 1900 వరకు, **ఫిలదెల్ఫియా సంఘకాలంగా** ప్రకటన గ్రంథంలో చూడగలం.

సర్వాధికారులుగా కొనసాగిన పోపులు 1806లో నెపోలియన్ చేతిలో దెబ్బతిన్నారు. 1870లో పియాస్ 9, పోప్‌గారు ఫ్రెంచి వారిని 10,000 సైన్యంతో పరిపాలిస్తుండేవారు. ఫ్రెంచి వారికి జర్మనీతో యుద్ధం ఎదురవడంతో ఫ్రెంచి వారు తమ 10వేల సైన్యాన్ని వెనక్కు తీసుకున్నారు. అప్పుడు ఇటలీ రాజు విక్టర్ ఇమ్మ్యానుయేల్ రోముపై పడి వశపరచుకున్నాడు. పోప్ రాజ్యం పోవడమే కాక మరోక రాజుకు పోప్ ఆధీనమయ్యాడు. సంఘ రాజ్య పాలన సుమారు క్రీ.శ. 754 నుండి 1870 వరకు అంటే 1100 సం. కొనసాగింది. అందరి రాజులకు అధిపతిగా ఉండి పాలించే పోపుకు ఇది కష్టతర మన్పించింది.

1929లో ముస్సోలిని వల్ల అధికారం తిరిగి పొంది 100 ఎకరాల వాటికన్ నగరంలో రాజుగా ఉంటూ ప్రపంచంలోని క్యాథలిక్కులకు అధికారి అయ్యాడు.

ప్రస్తుతం 20 శతాబ్దంలో విశ్వాసుల మధ్య ఆసక్తి అణగారి పోయింది భక్తి హీనత నామకార్థ స్థితి ప్రబలి సంఘం శాఖోపశాఖలై బలహీన పడింది.

ఈ కాలం సంఘాన్ని ప్రకటన గ్రంథంలో క్రీ.శ. 1900ల నుండి చివరి వరకు) **లవొదికయి సంఘం**గా చూడగలం. ఈ సంఘమును గూర్చి ప్రకటన 3:16లో నులివెచ్చగా ఉన్నావు అంటున్నాడు. కార్యక్రమములు జరుగుచున్నను సంఘమందు బహుకొద్ది ఆత్మీయ క్షేమమే కలుగుచున్నది. కార్యక్రమములతో

కూడిన ఉజ్జీవ కూడికలు జరుగుచున్నను ప్రభువుపై ఆధారపడక డబ్బుపై ఆధారపడే బోధకులను గాయకులను ఏర్పాటు చేయుచున్నందున నులి వెచ్చని తనమే కనబడుతున్నది.

"నీవు దరిద్రుడవు గ్రుడ్డివాడవు దిగంబరుడవై ఉన్నావని ఎరుగక నేను ధనవంతుడను ధనవృద్ధి చేసుకొన్నాను. నాకేమియు కొదువలేదని చెప్పుకొను చున్నావు" ప్రక. 3:17.

ఏ సంఘ కాలములో లేనంత డబ్బు ఆస్థిపాస్తులు ఈనాటి సంఘముల కున్నను వాక్యతర్ఫీదుగల బోధకులున్నను ఈనాటి సంఘములు ఆత్మీయ బీద స్థితిలో ఉన్నవి. సంఘ సభ్యులు లౌకికులు సినిమాలకు వెళ్ళువారు, చుట్టబీడి, సిగరెట్లు కాల్చు వారు, త్రాగుబోతులుగా వున్నారు. కొన్ని పర్యాయములు సంఘ నాయకులు కూడా పై అలవాట్లు కలిగియున్నారు. ఎవరైనా క్రొత్త వారు తమ సంఘమునకు వచ్చిన తమ కట్టడములు ఆస్థిపాస్తులు చూపి అతిశయించుచూ ఆత్మీయ దౌర్బల్యమును గూర్చి పట్టించుకొనని వారుగా ఉన్నారు.

"ఇదిగో తలుపునొద్ద తట్టుచున్నాను. ఎవడైనా నా స్వరము విని తలుపు తీసిన యెడల నేను అతని యొద్దకువచ్చి అతనితో నేను నాతో అతడును భోజనము చేయుదును" ప్రక. 3:20. ఈమాటలు రక్షణ పొందని వారికి మనము చెప్పుచున్నను సంఘముతో ప్రభువు చెప్పుచున్నాడని గమనించాలి.

ఈ లోకానికి ఆయనరాగా స్వజనులైన యూదులు ఆయనను చేర్చుకొనలేదు. లోకము ఆయనను సిలువ వేసెను. ఈనాటి సంఘము ఆయనను చేర్చుకొనక బయట ఉంచెను. లోపలికి రాగోరి తలుపు తట్టుచు ప్రభువెంత దయనీయ స్థితిలో ఉన్నాడో గమనించండి. అయినను సంఘము

ఈ స్థితిని గమనించక ఆయన లోపటనే ఉన్నాడని పాటలు పాడి స్తుతించి స్తోత్రము చేయుచున్నారు. అందులకై ఎవరైనా తలపు తీస్తే తీసినవారితో వ్యక్తిగతముగా భుజింతునని తానన్నాడేగాని సంఘముగా సహవాసము చేయు స్థితి ఉండునని చెప్పుట లేదు.

ప్రియ చదువరీ! నీ ఆత్మీయస్థితి ఏలాగున్నది. నులివెచ్చగా ఉన్నావా. తలుపు తెరచి ఆయన సహవాసములో నులివెచ్చని స్థితి సరిచేసుకొనుము. ఆశీర్వాదమునకు పాత్రుడవు కాగలవు. నీమట్టుకు నీవైనా బహు మానము పొందగలవు.

# సంఘ చరిత్ర

ప్రాచీన యుగము, మధ్య యుగము, నవీన యుగము అని సంఘ చరిత్రను మూడు యుగములుగా విభజించ వచ్చును. రోమా సామ్రాజ్య కాలములో సంఘము స్థాపింపబడినది. గనుక ఆ సామ్రాజ్యమును గూర్చి ముందుగా తెలుసుకొనుట అవసరము.

రోమా రాజ్య చక్రవర్తుల పేరు, వారు పరిపాలించిన కాలము ఇందులో ఇవ్వబడి యున్నది. మూడు యుగములకు సంబంధించిన సంగతులు బహు స్పష్టముగా వ్రాయబడి వుండుట ఈ పుస్తకము యొక్క ప్రత్యేకత.

- ✳ క్రొత్త నిబంధన కాల వివరముల పట్టిక
- ✳ అపోస్తలులు మిగిలిన మొదటి శతాబ్ద ప్రముఖుల క్లుప్త చరిత్ర - మరణ విధానము.
- ✳ ఆది సంఘానికి అధికారులైన రోమా బిషప్పుల పేరు, కాలము.

బహు చక్కగా చిత్రీకరింపబడియున్నవి. పుస్తకము చిన్నదైనను ఇందులోని విశేషాలు ఎంతో గొప్పవి. సంఘ చరిత్రను చక్కగా గ్రహించుటకు ఈ పుస్తకము తోడ్పడుననుటలో అనుమానము లేదు.

**Church History**
*Rs. 10-00*

SUDARSAN PRINTERS, 0863 - 2246245